


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 239 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 6 జనవరి 2026 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్

- చైనాను దాటేసిన భారత్
- ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా భారత్
- 184 కొత్త పంట వంగడాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- దిగుబడి పెంచే విత్తనాల అభివృద్ధిలో కీలక ముందడుగు
- పప్పులు, నూనె గింజల ఉత్పత్తి పెంచాలని శాస్త్రవేత్తలకు సూచన

# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి

- పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా
- సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన
- కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు



ఢిల్లీ

పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే - మిగతా3లో



# కవిత కొత్త పార్టీ జాగృతి!

- రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండి
- త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తా
- ఇంటి పార్టీ నుంచి అవమాన భారంతో బయటకు వస్తున్నా
- గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతాం.. సమస్యలపై పోరాడుతాం

హైదరాబాద్

ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. సోమవారం నాడు శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత. కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తన నేతృత్వంలో నడుస్తున్న జాగృతి సంస్థనే కొత్త పార్టీగా - మిగతా3లో



## అమెరికా నిర్బంధంలో వెనెజువెలా అధ్యక్షుడు...

- ఘాటుగా స్పందించిన చైనా
- ఇతర దేశాల సౌరభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోందన్న చైనా విదేశాంగ మంత్రి
- ఏ దేశానికి అంతర్జాతీయ జడ్జిగా వ్యవహరించే అర్హత లేదని వ్యాఖ్య
- బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ సమర్థించదన్న వాంగ్ యీ

## సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం



- నౌకా నిర్మాణం, మారిటైం సామర్థ్యం కలిగిన దేశాల్లో భారత్ ఓ కీలక అడుగు
- సముద్ర ప్రతాప్ నౌకను గోవా షిప్‌యార్డు సంస్థ నిర్మించింది
- సుమారు 60 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో సముద్ర ప్రతాప్‌ను తయారు చేశారు
- మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర , పర్యావరణ రక్షణతో పాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించనున్నది

## అత్యాచారం కేసులో దోషి.. పెరోల్‌పై 15వ సారి బయటకు వచ్చిన డేరా బాబా

- 40 రోజుల పెరోల్ పొందడంతో సునారియా జైలు నుంచి బయటకొచ్చిన గుర్మీత్
- 2017లో దోషిగా తేలినప్పటి నుంచి 15వసారి పెరోల్
- సిర్సాలోని డేరా ప్రధాన కార్యాలయంలో ఉంటాడని గుర్మీత్ అధికార ప్రతినిధి వెల్లడి



# ప్రత్యేక యాప్‌ల ద్వారా మోసాలు

- ప్రత్యేక యాప్‌లతో గాలం వేస్తున్న సైబర్ మోసగాళ్లు
- ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైపోతున్న యువత
- ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ప్రాణాలు బలి తీసుకుంటున్న యువకులు
- ప్రత్యేక యాప్‌ల బెట్టింగులతో యువతకు గాలం
- రూ.లక్షల్లో డబ్బులు కొట్టేస్తున్న సైబర్ నేరగాళ్లు



హైదరాబాద్

లైన్ బెట్టింగ్ యువత ప్రాణాలు తీస్తోంది. ప్రతి ఒక్కరు సులువుగా డబ్బు సంపాదించేందుకు ఆశపడతారు. అందులో భాగంగా కొందరు యువత ఆన్‌లైన్ పందేలకు ఆకర్షితులై రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. ఆ తర్వాత అవమాన భారంతో ప్రాణాలు తీసుకుంటున్నారు. ఒకదాని వెంట ఒకటి బెట్టింగ్, గేమింగ్ ఇలా పేరు ఏదైనా ఆన్‌లైన్ ఆటలు వారి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ఇలా అడ్డదారుల్లో డబ్బు సంపాదించాలి, రాత్రికి రాత్రే సంపన్నులు అవ్వాలనే అత్యాశ వల్ల చివరికి రూ.వేలు, రూ.లక్షలు - మిగతా3లో



## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.
- ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరు
- హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగై పోయారు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# కవిత ఆరోపణలు.. చర్యలు తీసుకోని సీఎం

- టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుంది
- బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరింది



హైదరాబాద్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. - మిగతా3లో

# చరిత్ర సృష్టించనున్న సిద్ధరామయ్య!

**బెంగళూరు:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. జనవరి ఆరు రేపటితో అత్యధిక కాలం ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి రికార్డును ఆయన సమం చేయనున్నారు. ఆ తరువాత రోజుతో అధిక కాలం పనిచేసిన వ్యక్తిగా కొత్త రికార్డు సృష్టించనున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటకలో ముఖ్యమంత్రి అనుచరులు, శ్రేయోభిలాషులు సంబురాలు చేసుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం కర్ణాటకలో ముఖ్యమంత్రి పీఠం కోసం జరిగిన హంగామా అంతా ఇంతా కాదు. ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఇద్దరూ సీఎం కుర్చీ కోసం పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో హైకమాండ్ ఎంట్రీతో ప్రస్తుతానికి ఆ విషయం సద్దుమణిగింది. అయితే ఇదిలా ఉండగా ప్రస్తుతం సిద్ధరామయ్య సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. రేపటితో అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన కాలాన్ని సమం చేసిన ఆయన... ఎల్లుండితో ఆ రికార్డు బద్దలు కొట్టనున్నారు. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డి. దేవరాజ్ ఉర్స్ ఇంతకాలం వరకూ అక్కడ అధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఉన్నారు. ఆయన 1972-77, 1978-80 కాలంలో సీఎంగా కర్ణాటకకు సేవలంధించారు. మెత్తంగా ఆయన 7సంవత్సరాల 239రోజులు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే రేపటితో సిద్ధరామయ్య ఆరికార్డును సమం చేస్తారు. 2013-18తో పాటు 2023నుంచి ఆయన సీఎంగా కొనసాగుతున్నారు. దీంతో జనవరి ఏడుతో అత్యధిక కాలం కర్ణాటకకు సీఎంగా పనిచేసిన వ్యక్తిగా ఆయన రికార్డు




సృష్టించనున్నారు. అయితే ఈ రికార్డుపై సిద్ధరామయ్య స్పందించారు... "ప్రజల ప్రేమ ఆశీర్వాదం వల్లే ఇంతకాలం పాటు ముఖ్యమంత్రిగా సేవలంధించా, రాజకీయాల్లోకి ప్రవేశించేటప్పుడు మంత్రి, ముఖ్యమంత్రిగా సేవలంధిస్తానని నేను అనుకోలేదు. కేవలం ఎమ్మెల్యేగా గెలవాలనుకున్నాను". అని సిద్ధరామయ్య అన్నారు. ఇప్పటివరకూ తాను మెత్తం 13 ఎన్నికల్లో పోటీచేస్తే ఎనిమిది ఎన్నికల్లో గెలిచానని తెలిపారు. తొలిసారి తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రజలే తనకు నిధులు సమకూర్చి గెలిపించారన్నారు. సచిన్ రికార్డును విరాట్ కోహ్లీ బద్దలుగొట్టినట్లుగా తాను వాటిని అధిగమించానని సిద్ధరామయ్య సరదాగా అన్నారు.

# సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం

పనాజీ: భారతీయ కోస్టు గార్డుకు చెందిన సముద్ర ప్రతాప్ నౌక ఇవాళ జలప్రవేశం చేసింది. గోవాలో జరిగిన కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. సముద్ర ప్రతాప్‌ను పొల్యూషన్ కంట్రోల్ వెసల్‌గా వర్ణిస్తున్నారు. ఈ నౌకను స్వదేశీయంగా తయారు చేశారు. నౌకా నిర్మాణం, మారిటైం సామర్థ్యం కలిగిన దేశాల్లో భారత్ ఓ కీలక అడుగు వేసింది. సముద్ర ప్రతాప్ నౌకను గోవా షిప్‌యార్డు సంస్థ నిర్మించింది. సుమారు 60 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో సముద్ర ప్రతాప్‌ను తయారు చేశారు. ఇండియన్ కోస్టు గార్డు వద్ద ఉన్న నౌకల్లో సముద్ర ప్రతాప్ అతిపెద్ద నౌకగా గుర్తింపు తెచ్చుకున్నది. మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర , పర్యావరణ రక్షణతో పాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించనున్నది. మారిటైం సవాళ్లను ఎదుర్కొనే రీతిలో సముద్ర ప్రతాప్ యుద్ధనౌకను తయారు చేసినట్లు మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసే నౌకల్లో 90 శాతం స్వంత వస్తువులను వాడే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రాథమికంగా పొల్యూషన్ కంట్రోల్ కోసం దీన్ని డిజైన్ చేశామన్నారు. సముద్ర పర్యారవణ రక్షణ వ్యూహాత్మక అవసరమని, నైతిక బాధ్యత అని ఆయన అన్నారు. అడ్వాన్స్‌డ్ ఎన్విరాన్మెంటల్ రెస్పాన్స్ సామర్థ్యం ఉన్న దేశాల్లో ఇప్పుడు ఇండియా కూడా అగ్రభాగాన నిలుస్తుందని మంత్రి అన్నారు. సముద్రాలు స్వచ్ఛంగా ఉంటే, వాణిజ్యం సురక్షితంగా సాగుతుందన్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతియుత, స్థిరమైన మారిటైం ఎన్విరాన్మెంట్ కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. సుముద్ర ప్రతాప్ నౌక సుమారు 114.5 మీటర్ల పొడుగు



ఉంటుంది. 4200 టన్నులు బరువు ఉన్నది. సుమారు 22 నాట్ల వేగంతో ఇది ప్రయాణిస్తుంది.

# స్థానికంగా బలపడుతోన్న కమలం

**న్యూఢిల్లీ :** భారతీయ జనతాపార్టీ.. ప్రపంచంలో అత్యధిక సభ్యంత్వం కలిగిన పార్టీ. 12 ఏళ్లుగా దేశంలో అధికారంలో ఉంది. ఉత్తరాది పార్టీగా పదేళ్ల క్రితం వరకు బీజేపీకి ముద్ర ఉండేది. కానీ తర్వాత దక్షిణాదిన కూడా పాగా వేసింది. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారంలోకి వచ్చింది. కేరళ, తెలంగాణ, తమిళనాడులో పాగా వేయాలని ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉంటే.. దక్షిణాదిలో బీజేపీ అర్బన్ పార్టీగానే గుర్తింపు ఉంది. కానీ 2025 డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. ప్రతిపక్ష కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టింది. ప్రాంతీయ పార్టీలను మించి సీట్లు గెలిచింది. దీంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతోందన్న సంకేతాలు వస్తున్నాయి. మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, గోవా, అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది.

**మహారాష్ట్రలో..**

మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 117 స్థానాలతో ముందంజలో నిలిచింది. మిత్ర పక్షాలు ఈక్‌నాథ్ శిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ కలిసి 200+ సీట్లు సాధించాయి. మహాఘట్‌బంధన్‌కు 37 మాత్రమే వచ్చాయి. ఈ మైత్రి విజయం బీజేపీ దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల్లో బలపడుతుందనడానికి నిదర్శనం.

**కర్ణాటకలో అధికార పార్టీకి షాక్..**

కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో పట్టణ స్థానిక సంస్థల్లో బీజేపీ 40 సీట్లతో ఆధిక్యం చెప్పింది. కాంగ్రెస్ 23, జేడీఎస్ ఒకటి, స్వతంత్రులు 2 మాత్రమే గెలిచారు. అధికార పార్టీని కాదని అక్కడి ఓటర్లు బీజేపీకి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించారు.

**గోవాలో..**




ఉత్తరాది రాష్ట్రం గోవాలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఇక్కడ బీజేపీ?మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ కూటమి 32 సీట్లు సాధించింది. కాంగ్రెస్ 10, ఆప్ 1, స్వతంత్రులు 4. అధికార బీజేపీ స్థానిక స్థాయిలో బలపడినట్లు నిదర్శనం.

**అరుణాచల్ ప్రదేశ్..**

అరుణాచల్‌లో జిల్లా కౌన్సిల్‌లో బీజేపీ 170 సీట్లు, పంచాయతీల్లో 6,085 సీట్లు గెలిచాయి. పీపీఏ 648, ఎన్‌పీపీ 160, స్వతంత్రులు 627, కాంగ్రెస్ 216 గెలిచాయి. ఈశాన్య రాష్ట్రంలో బీజేపీ ఆధిపత్యం పెరగడం గమనార్హం.

**కేరళలో..**

కేరళ పంచాయతీల్లో యూడీఎఫ్ 505, ఎల్‌డీఎఫ్ 345, స్వతంత్రులు 64, బీజేపీ 26 సీట్లు గెలిచాయి. తిరువనంతపురం మున్సిపాలిటీలో బీజేపీ గణనీయ పురోగతి చెందింది. గతంతో పోలిస్తే చాలా పంచాయతీల్లో బీజేపీ విజయం షాధించింది. ఈ ఎన్నికలు బీజేపీ అట్టడుగుస్థాయి బలాన్ని చూపుతున్నాయి. అధికారంలో లేని రాష్ట్రాల్లో కూడా బీజేపీ బలపడింది. 2024 లోక్‌సభ తర్వాత పార్టీ స్థానిక స్థాయిలో దృష్టి పెట్టి, దక్షిణ?ఈశాన్యంలో పట్టు పెంచుకుంది. తెలంగాణలో కూడా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది.

## ప్రపంచంలోనే అత్యంత భారీ శివలింగం.. మధ్యలోనే నిలిచిపోయిన ప్రయాణం

ప్రపంచంలోనే అతిపెద్దదైన, అత్యంత బరువైన శివలింగం ప్రయాణం మధ్యలోనే నిలిచిపోయింది. తమిళనాడులోని మహాబలిపురంలో తయారైన శివలింగం అదివారం ఉదయం బీహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చేరుకుంది. గోపాల్‌గంజ్‌లో గండక్ నది (నారాయణి నది) పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో ఆ భారీ శివలింగాన్ని తరలించడం అక్కడి అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. ఈ భారీ శివలింగం బరువు సుమారు 210 టన్నులు కాగా.. దీనిని తరలిస్తున్న 106 చక్రాల ప్రత్యేక ట్రైలర్ (లారీ) బరువు మరో 160 టన్నులు. ఈ రెండింటి మొత్తం బరువును ఆ వంతెన మోయలేదని నిపుణులు చెబుతున్నారు. వంతెనపై చాలాచోట్ల పగుళ్లు ఉన్నట్లు ప్రాథమిక తనిఖీల్లో గుర్తించడంతో భద్రతాపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, బీహార్ రాజ్యపుల్ నిర్మాణ్ నిగమ్ లిమిటెడ్ బృందాలను పిలిపించినట్లు జిల్లా కలెక్టర్ పవన్ కుమార్ సిన్హా తెలిపారు. బీహార్ మంత్రి అశోక్ చౌదరి కూడా గోపాల్‌గంజ్‌కు వచ్చి వంతెనను స్వయంగా పరిశీలించనున్నా రు. వారి పరిశీలన అనంతరం శివలింగం తరలింపుపై



క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కాగా ఈ మహా శివలింగాన్ని తూర్పు చంపారన్ జిల్లా కేంద్రమైన మోతిహారిలోని విరాట్ రామాయణ్ ఆలయానికి తరలించాల్సి ఉంది. ఈ భారీ వాహనం మహాబలిపురం నుంచి 3,178 కిలోమీటర్ల దూరం ప్రయాణించి 32 రోజుల్లో ఈ వాహనం గోపాల్‌గంజ్‌కు చేరుకుంది. శివలింగం తూర్పు చంపారన్ చేరుకోవడానికి మరో రెండు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ, వాటి పరిస్థితి సంతృప్తికరంగా లేదని అధికారులు చెబుతున్నారు. ఒక మార్గంలోని వంతెన సామర్థ్యం సరిపోదని, మరో మార్గంలో కూడా అనేక చిన్న వంతెనలు, కల్వర్టులు ఉండటం తో భారీ వాహనం ప్రయాణించడం కష్టమని భావిస్తున్నారు. దాంతో శివలింగాన్ని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చేందుకు అధికారులు అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు.

## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్



బియ్యం ఉత్పత్తిలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు అగ్ర స్థానంలో ఉన్న చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో వెల్లడించారు. భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 కొత్త వంగడాలను మంత్రి విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధిలో భారత్ గొప్ప విజయం సాధించిందని, ఇప్పుడు ప్రపంచ మార్కెట్లకు బియ్యాన్ని ఎగుమతి చేసే ప్రముఖ దేశంగా మారిందని అన్నారు. ఈ కొత్త వంగడాలను సాధ్యమైనంత త్వరగా రైతులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చేందుకు పప్పుధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలోని గత 11 ఏళ్లలో 3,236 అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఆమోదం తెలిపినట్లు గుర్తుచేశారు. వాతావరణ మార్పులు, కరవు, నేలల లవణీయత వంటి సవాళ్లను తట్టుకునేలా ఈ కొత్త వంగడాలను రూపొందించినట్లు వివరించారు. ఒకప్పుడు ఆహార కొరత ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు ప్రపంచ దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే స్థాయికి చేరిందని చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఐసీఏఆర్, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు.

## అత్యాచారం కేసులో దోషి.. పెరోల్‌పై 15వ సారి బయటకు వచ్చిన డేరా బాబా



డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ 40 రోజుల పెరోల్ పొందడంతో సోమవారం సునారియా జైలు నుంచి విడుదలయ్యారు. తన ఇద్దరు భక్తురాళ్లపై అత్యాచారం చేసినందుకు 20 సంవత్సరాల జైలు శిక్ష అనుభవిస్తున్న ఆయన, 2017లో దోషిగా తేలినప్పటి నుంచి పెరోల్‌పై బయటకు రావడం ఇది 15వ సారి కావడం గమనార్హం. పెరోల్ కాలంలో, ఆయన హర్యానాలోని సిర్సాలో గల డేరా ప్రధాన కార్యాలయంలో ఉంటారని ఆ శాఖ ప్రతినిధి మరియు న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 16 సంవత్సరాల క్రితం జర్నలిస్టు హత్య కేసులోనూ గుర్మీత్ సింగ్‌ను కోర్టు 2019లో దోషిగా తేల్చింది. గతంలో 2025 ఏప్రిల్‌లో 21 రోజులు, 2025 ఆగస్టులో కూడా 40 రోజుల పెరోల్‌పై ఆయన బయటకు వచ్చారు. మరోవైపు గుర్మీత్ సింగ్‌కు పెరోల్ ఇవ్వడాన్ని సిక్కు సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి.

## అమెరికా నిర్బంధంలో వెనెజువెలా అధ్యక్షుడు



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అమెరికా సైనిక బలగాలు పట్టుకుని న్యూయార్క్‌కు తరలించిన ఘటన ప్రపంచవ్యాప్తంగా భారీ చర్చను రేపుతోంది. ఈ సంఘటనపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, అమెరికా తనను తాను ప్రపంచ పోలీస్‌గా భావించుకుని ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఏ దేశానికి అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించడానికి అర్హత లేదని, బలప్రయోగంతో తమ ఇష్టాలను రుద్దడం సరికాదని స్పష్టం చేశారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితి అస్థిరంగా ఉందని ఆయన చెప్పారు. బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు అన్ని దేశాల సార్వభౌ మత్వాన్ని రక్షించాలని అన్నారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలా చమురును అత్యధికంగా కొనుగోలు చేస్తున్న చైనా, ఈ ఘటనను ఏకపక్ష దురాక్రమణగా అభివర్ణిస్తూ అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ సంబంధాలను మరింత దిగజారుస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది.

## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు




ప్రస్తుతం వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితి ఈ ప్రపంచానికి మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరని ఖర్గే అన్నారు. హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగైపోయారని చెప్పారు. కొంతమంది కుటిల ఆలోచనలతో ప్రపంచ శాంతిని చెడగొట్టేందుకు ప్రయత్నించడం మంచిది కాదని అన్నారు. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య శాంతిని నెలకొల్పడంలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ ఎప్పుడూ చెబుతుంటాడని, ఇప్పటివరకు దాదాపు 70 సార్లు ఈ విషయం చెప్పాడని తెలిపారు. ఈ ప్రపంచంలో తానే అత్యంత గొప్ప వ్యక్తినని, ఈ ప్రపంచం తనముందు మోకరిల్లుతుందనేది ట్రంప్ మాటలకు అర్థమని ఖర్గే చెప్పారు. కానీ ట్రంప్ ముందు మోకారిల్లాల్సిన అవసరం ఈ ప్రపంచానికి లేదని అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ముందుకు పోతామని వ్యాఖ్యానించారు. 'బతుకు, బతుకనివ్వు' అనేది నెహ్రూ పాలసీ అని, అదే మా పాలసీ కూడా అని చెప్పారు. ట్రంప్ మాట్లాడిన ఒక ఆడియో విన్నానని, 'మోదీకి నేనంటే గౌరవమని, నా మాట వింటాడని నాకు తెలుసు' అన్నది ఆ ఆడియో సారాంశమని ఖర్గే అన్నారు. అంటే మోదీ తన కంట్రోల్‌లో ఉన్నాడనేది దీని అర్థమా..? అని ఆయన ప్రశ్నించారు. మోదీ ఎందుకు ట్రంప్ ముందు బెండ్ అవుతున్నాడో తనకు అర్థం కావడం లేదని అన్నారు. ఇది దేశానికి ప్రమాదకరమని చెప్పారు. నిన్ను ప్రజలు ప్రధానిగా ఎన్నుకున్నది ట్రంప్ చెప్పినట్లు తలూపడానికి కాదని అన్నారు.

# ఘనంగా మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం







**బెల్లంపల్లి,జనవరి05(సూర్యరేఖ)** బెల్లంపల్లి,లోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం రైల్వేస్టేషన్ వద్ద కల అకాడమీ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు తమ అకాడమీకి సంవత్సర కాలంగా సహాయ సహకారాలు అందజేసిన పలువురికి క్రికెట్ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారుల తల్లిదండ్రులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ఎస్జిఎఫ్ లో అండర్14 అండర్ 17అండర్19 విభాగంలో తమ వద్ద క్రికెట్ నేర్చుకుంటున్నా విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనారని అలాగే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో కూడా ఎంపికైనారని ఆయన తెలిపారు. బెల్లంపల్లి తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,కెరీర్ గ్రూప్ చైర్మన్ రాజేష్ గౌడ్,ఎస్ జిఎఫ్ కాలేజ్ పిడి బాబురావు,ఎస్ జిఎఫ్ స్కూల్స్ ఆర్గనైజర్ గోపాల్ ఒకేషనల్ గ్రూప్ ప్రిన్సిపాల్ రాజేష్,కోచ్ గౌతం,బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత,తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు-పిల్లల బంధాన్ని బలోపేతం చేసేందుకే హ్యాపీ క్లబ్

**శ్రీచైతన్య పాఠశాలలో హ్యాపీ క్లబ్ కార్యక్రమం..**
**ప్రిన్సిపాల్ ఎం.రమేష్**





**మందమర్రి,జనవరి05(సూర్యరేఖ)**కుటుంబ సభ్యుల మధ్య అవగాహన,సంభాషణలు పెంచి పరస్పర గౌరవాన్ని అభివృద్ధి చేయడంతో పాటు తల్లిదండ్రులు-పిల్లల బంధాన్ని బలోపేతం చేసేందుకే హ్యాపీ క్లబ్ కార్యక్రమం దోహదపడుతుందని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ అన్నారు.సోమవారం మందమర్రి పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన 'హ్యాపీ క్లబ్' కార్యక్రమంలో సిబ్యాచ్ కు చెందిన 6వ తరగతి నుండి 9వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.రమేష్,డీన్ రవి,లు మాట్లాడుతూ. హ్యాపీ క్లబ్ అనేది తల్లిదండ్రులను పిల్లలను సరదా ఆటలు కార్యక్రమాల ద్వారా కలిపే ఒక కార్యక్రమని ఇది పిల్లలతో బలమైన బంధాన్ని పెంచుకోవడానికి,వారి భావోద్వేగ తెలివితేటలను మెరుగుపరచడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి సహాయపడుతుందని అన్నారు. విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక శ్రేయస్సు విద్యా విజయానికి తోడ్పడే ఒక మంచి కార్యక్రమమని తెలిపారు.హ్యాపీ క్లబ్ యొక్క ముఖ్యఉద్దేశాలను తల్లిదండ్రులకు, పిల్లలకు తెలుపుతూ తల్లిదండ్రుల-పిల్లల బంధాన్ని బలోపేతం చేయడం,సరదా కార్యక్రమాల ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాన్ని పెంచుతు, భావోద్వేగ వికాసంతో పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో నియంత్రించడంలో సహాయపడుతుందని అంతేకాక ఆత్మవిశ్వాసం పెంపునకు పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచడానికి కృషి చేస్తుందని అన్నారు.విద్యా విజయానికి తోడ్పాటులో విద్యా సంస్థలలోని పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు చదువులో రాణించడానికి ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని హ్యాపీ క్లబ్ యొక్క కార్యక్రమ విశిష్ట వారు వివరించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట రాజకీయాల్లో భూకంపం.. కాట్రియాల సర్పంచ్ కాంగ్రెస్ గూటికి....



**రామయంపేట,జనవరి05(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఆయనను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి వెళ్లిన సర్పంచ్ దంపతులు, మైనంపల్లి హనుమంతరావు మరియు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో కాట్రియాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు..ఈ చేరికతో రామాయంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రాజకీయ మార్పుకు బలమైన మద్దతు ప్రకటించారు..

## అయ్యప్ప స్వాములకు పండ్లు,ఫలహారాలు అందచేసిన ముస్లిం మైనార్టీ సోదరులు



**రామకృష్ణాపూర్,జనవరి05(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ పట్టణంలోని గణేష్ ఆలయం నుండి శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాల ధారణ స్వాములకు రామకృష్ణాపూర్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు పండ్లు, ఫలహారాలు త్రాగునీటి బాటిల్స్ అందజేసారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా రామకృష్ణాపూర్ పట్టణంలో కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం అనే భేదం లేకుండా అయ్యప్పస్వాములకు బిక్ష (అన్నదానం) పెడుతూ వారి మత విశ్వాసాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండడం జరుగుతుందని, గత 41రోజులుగా అయ్యప్ప కఠోర దీక్షను చేపట్టి పవిత్ర అయ్యప్ప దర్శనానికి శబరిమల వెళ్తున్న స్వాముల ప్రయాణం సాఫీగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ ముందస్తు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ముస్లిం సోదరులు ఖాజా షరీఫ్ అంకుష్,షఫీ, మన్సూర్ అహ్మద్ మోహిత్ గౌస్ మేరాజ్,అఫ్జల్, తహర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెరాజు, గాండ్ల సమ్మయ్య,నీలం శ్రీనివాస్ గౌడ్,విద్యసాగర్, కనకరాజు సుధాకర్ రాజేష్ గురుస్వామి కృష్ణమూర్తి, అయ్యప్ప స్వాములు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీధిలైట్ల సమస్యపై ప్రజల విజ్ఞప్తికి స్పందించిన టీఆర్ఎస్ నాయకుడు అలీ భాయ్



**బెల్లంపల్లి,జనవరి05(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని 28వ వార్డులో పాలుకాల నీల్లో వీధిలైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని అక్కడి ప్రజలు, మహిళలు టీఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జి అలీ భాయ్ నజిమా దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను తెలుసుకున్న వెంటనే ఆమె స్పందించి మున్సిపల్ అధికారులతో చర్చలు జరిపి చర్యలు తీసుకున్నారు సర్వీస్ వైర్ అందుబాటులో లేకపోవడంతో సుమారు వంద మీటర్ల సర్వీస్ వైర్‌ను సొంత ఖర్చులతో తెప్పించి బస్తీలో వీధిలైట్లను ఏర్పాటు చేయించారు.వెంటనే పనులు పూర్తి చేసి వార్డులో మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేసినందుకు అలీ భాయ్ నజిమా సేవలను వార్డు ప్రజలు మహిళలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. బెల్లంపల్లిలోని 34 వార్డుల్లో 28వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో అందరూ కలిసి అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గుడుంబా లిక్కర్ విక్రయ దారులు బైండోవర్




**రామకృష్ణాపూర్,జనవరి05(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ గుడుంబా,లిక్కర్ విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.గుడుంబా,లిక్కర్ విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు (3)వ్యక్తులను గుర్తించి,వారిని మందమర్రి తహశీల్దార్ (ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్)పనగంటి సతీష్ కుమార్ శర్మ ముందు సోమవారం హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ...మండలంలోని రామకృష్ణాపూర్ స్టేషన్ పరిదిలో గుడుంబా &అక్రమ లిక్కర్ రహిత సమాజం కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి తిరిగి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినమైన నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఎవరికైనా అక్రమ గుడుంబా తయారీ సమాచారం తెలిస్తే 8712656572 సెల్ ఫోన్ నెంబర్ కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం తీవ్ర పోటీ..

**కామారెడ్డి,జనవరి05(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల బరిలో దిగేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ ఉంది ఒక్కోవార్డు నుంచి నాలుగు నుండి ఐదు మంది పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.మున్సిపల్ ఏరియాలో నాయకులు సందడి ప్రారంభమైంది.ఎన్నికల కమిషన్ మున్సిపల్ నోటిఫికేషన్ వెలువరించక ముందే మున్సిపల్ ఏరియాలో రాజకీయం వేడెక్కింది. అధికార కాంగ్రెస్ పార్టీ భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీలు వార్డుల వారీగా పోటీ చేసే ఆశవాహుల వివరాలను సేకరించి సిద్ధం చేసుకుంటున్నారు.కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. టికెట్లు పొందేందుకు తోట ముఠా నీడలు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ప్రధాన నాయకుల చుట్టూ చెక్కలు కొడుతున్నారు.అవసరమైతే ఈ దఫా ఎలాగైనా పోటీ చేయాలన్న దృడ సంకల్పంతో మున్సిపల్ పరిధిలోని నాయకులందరూ ఇతర పార్టీలోకి మారైనా సరే టికెట్లు సాధించి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ ఎన్నికలు సవాల్గా తీసుకుంది. బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ గత ఎన్నికల్లో 8 స్థానాలు గెలుచుకోగా ఈసారి ఎలాగైనా కామారెడ్డి మున్సిపల్ పై కాషాయ జెండా ఎగరవేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వార్డులో ఉన్న నాయకులకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు ఆర్థికంగా ఉన్న అభ్యర్థులను బరిలోకి దింపాలని చూస్తున్నారు.ఈసారి జనసేన పార్టీ కూడా బలమైన చోట పోటీ చేయాలని ఆలోచన ఉంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన కార్యకర్తలకు మీరు పోటీ చేయండి నా సహకారం ఉంటదని మొన్న కొండగట్టుకు వచ్చిన సందర్భంగా ముఖ్య కార్యకర్తలకు ఆయన సూచించారు.

## రంగారెడ్డి జిల్లా ఉనికిని దెబ్బతీసే కుట్రలను సహించం..

**బీజేపీ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**



**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ)**రంగారెడ్డి జిల్లా ఉనికిని దెబ్బతీసే కుట్రలను సహించబోమని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును కలిసి జిల్లా పరిణామాలను బీజేపీ బృందం వివరించింది. రాజేంద్రనగర్,మహేశ్వరం నియోజకవర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆందోళన ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా భౌగోళిక ఉనికిని,రాజకీయ ప్రాముఖ్యతను దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నేతృత్వంలో జిల్లా సీనియర్ నాయకుల బృందం,రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావులను కలిసి జిల్లాలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ...జీహెచ్ఎంసీ పునర్విభజన పేరుతో రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ల పోలీస్ కమిషనరేట్ పరిధిలను మార్చడం,భవిష్యత్తులో ఈ ప్రాంతాలను హైదరాబాద్ జిల్లాలో విలీనం చేసే దిశగా అడుగులు వేయడం జిల్లా ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు. ఇది ఒక ప్రణాళికాబద్ధమైన కుట్ర అని,దీనివల్ల రంగారెడ్డి జిల్లా అస్తిత్వం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్కొండ-గోశామహల్ జిల్లా ప్రభారి వై.శ్రీధర్,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,వనపర్తి జిల్లా ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొమరయ్య,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పోన్నముని మల్లేష్ యాదవ్,కో-కన్వీనర్ బుర్ర మహాలింగం గౌడ్,ఇతర జిల్లా,మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల,జనవరి05(సూర్యరేఖ) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్సెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని,ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.లక్సెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మి గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని,తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని,తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు.మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మి తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన చింతల లక్ష్మి తన భర్త చనిపోయారని,ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున,తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణం లోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు,గ్రీన్ మ్యాట్ ఏర్పాటు,మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ సరైన స్థలంలో నిర్మించాలి..

**కార్మిక సంఘాల ఐక్యవేదిక**



**బెల్లంపల్లి,జనవరి05(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సంబంధించి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉపజిల్లా పాలనాధికారి (ఏడిఓ)కు వినతిపత్రం అందజేశారు.బెల్లంపల్లి పట్టణానికి సమీపంలో, నాలుగు వరుసల జాతీయ రహదారిని ఆనుకొని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 60,112,142, 143,144 లలో విస్తారమైన ప్రభుత్వభూమి ఉన్నప్పటికీ,ఆస్థలాన్ని పక్కనపెట్టి సింగరేణి లీజు భూముల్లో స్కూల్ నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.లీజు భూముల్లో నిర్మాణం చేపడితే భవిష్యత్తులో ప్రజాధనం వృథా అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను భూమాఫియా, దళారులు అక్రమంగా కబ్జా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల ఉపాధిని దెబ్బతీయడం సరికాదని,ఉపాధి కల్పించేదే నిజమైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. కావున, అక్రమ భూకబ్జాలపై కఠిన చర్యలు తీసుకొని,363 జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని అలాగే ఎర్రకుంట చెరువు పునరుద్ధరణ పనులను పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను కార్మిక సంఘాల ఐక్యవేదిక కోరింది.ఈ కార్యక్రమంలో టి.మణి రామ్ సింగ్, ఎం.డి.చాంద్ పాషా,అంబాల మహేందర్, బొల్లు మల్లయ్య గైన తిరుపతి,కె.శంకర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ





**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీ మణికంఠ హిల్స్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.అయ్యప్ప స్వామి కృప వారి కుటుంబ సభ్యుల అందరిపైనా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ మేరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అన్నారు.అయ్యప్ప పూజా కార్యక్రమంలో మాజీ దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కుమారులు, కోడండ్లు గౌతంరెడ్డి దివ్యరెడ్డి అల్లోల తదితరులు పాల్గొన్నారు.

## జాతకంగుప్తనిధుల పేరుతో అమాయకులను మోసం

**ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన రామాయంపేట పోలీసులు..**



**రామాయంపేట,జనవరి05(సూర్యరేఖ)**జాతకం చూస్తామంటూ,గుప్తనిధులు బయటకు తీస్తామని నమ్మించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురు వ్యక్తులను రామాయంపేట పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలను రామాయంపేట ఎస్ఐ బాలరాజు తెలిపారు.గత కొన్ని రోజులుగా సిరిసిల్ల జిల్లా వాస్తవ్యులైన కదకంచి రాజారాం,కదకంచి రాకేష్ సదుల అశోక్ అనే ముగ్గురు వ్యక్తులు రామాయంపేట మండల పరిధిలోని కాట్రియల్ గ్రామం సహా చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ జాతకం చూస్తామని,ఇళ్లలో గుప్తనిధులు ఉన్నాయని నమ్మిస్తూ అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.కట్రీయాల్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుంచి డబ్బులు తీసుకొని వారు పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి,నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ బాలరాజు మాట్లాడుతూడజాతకం చూస్తామంటూ లేదా గుప్తనిధులు ఉన్నాయని నమ్మించి మోసం చేసే వారి మాటలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని సూచించారు.ఇలాంటి అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## తెలంగాణ నార్సింగ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి05 (సూర్యరేఖ)** తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్అసోసి యేషన్ క్యాలెండర్ నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్యగౌడ్,సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఆసుపత్రికి వచ్చే పేద,మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నార్సింగ్ సిబ్బంది అభినందించారు.రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, డా.రాఘవేందర్, మెడిసిన్ హెచ్ఓడి నజ్మ,పాథాలజీ హెచ్ఓడి సుందరీ దేవీ నర్సింగ్ సూపరినింటెండేట్ కల్పన,యూనియన్ ప్రెసిడెంట్ కవిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి షబ్బీర్,




జనరల్ సెక్రెటరీ రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ హనుమంతు,వి. జయ్ కుమార్,ఈసీ మెంబర్స్ అనసూయమ్మ, నారాయణమ్మ,అచ్యుత్ రెడ్డి,పల్లవి,కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,ముస్తఫా దీక్షిత్,ఆంజనేయులు వినోద్, పర్వీన్,జమున తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి ధరించి శబరియాత్రకు తరలిన అయ్యప్ప స్వాములు



**రామకృష్ణాపూర్,జనవరి05(సూర్యరేఖ) :** అయ్యప్ప స్వామి మాల ధరించి మండల దీక్ష ముగించుకున్న రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు స్థానిక గణేష్ మందిరంలో సోమవారం గురుస్వామి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇరుముడులు ధరించి శబరిమల యాత్రకు బయల్దేరారు.స్వాములు మాలాదారులకు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇరుముడి కట్టారు.అయ్యప్ప మాల ధరించిన ప్రతి భక్తుడు భక్తి మార్గంలో నడుస్తూ నలుగురికి ఆదర్శప్రాయంగా నిలుస్తారని కృష్ణమూర్తి గురుస్వామి అన్నారు.దీక్షను దిగ్విజయం చేయడంలో కుటుంబ సభ్యుల సహకారం ముఖ్యపాత్ర పోషిస్తుందని,యాత్ర శుభకరంగా జరగాలని మణికంఠుడిని వేడుకున్నారు.

## బారాసకు రాజీనామా-కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కామారెడ్డి,జనవరి05(సూర్యరేఖ) :** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి కి చెందిన 34వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు లధురి శ్రీనివాస్ యాదవ్,లధురి రామ్ యాదవ్,లధురి నాగార్జున యాదవ్ లు బిఆర్ఎస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వనికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వనిత రవి,వైస్ ఎంపీపీ నరేష్,వెంకటి పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు అధికారిక సన్మానం




**బెల్లంపల్లి,జనవరి05(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండల కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను అధికారికంగా సన్మానించే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి మహేందర్ హాజరై మాట్లాడుతూ...గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు.ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా,రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ప్రజా సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాల రుణాలు పక్కదారి..కథనంపై స్పందించిన పిడి (కిషన్)

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జనవరి05(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలో మహిళా సంఘాలలో జరుగుతున్న అవకతవకలపై సోమవారం సూర్యరేఖ పత్రికలో మహిళా సంఘాల రుణాలు పక్కదారి పట్టించుకునే నాథుడే లేడా అన్న కథనానికి మంచిర్యాల జిల్లా అధికారి డిఆర్డిఏ పిడి కిషన్ స్పందించారు.దండపెల్లి,ముత్యంపేట్,జన్నారం, చెన్నూర్,జైపూర్ ప్రాంతాలలో మహిళా సంఘాలలో జరుగుతున్న అవకతవకలపై క్షుణ్ణంగా విచారణ చేపట్టి బాధ్యులపై,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఇంత పెద్ద మొత్తంలో ఆవకతోకలు జరుగుతున్నట్టు తమ దృష్టికి రాలేదని ఇప్పుడు సూర్యరేఖ పత్రిక ద్వారా అక్కడ జరిగేటటువంటి అవకతవకలు మా దృష్టికి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అక్రమాలకు పాల్పడేటటువంటి వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని,వారిపై చట్టరీత్యాచర్యలు తప్పవని ఆయన తెలిపారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించవలసిన ఓ అధికారిని మహిళా సంఘ భవనంలో తన కింది స్థాయి సిబ్బందితో విధులు నిర్వహించడం ఏమిటని మా ప్రతినిధి ప్రశ్నించగా అధి త్వరలో ఆ సమస్యపై క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని డిఆర్డిఏ పిడి కిషన్ తెలిపారు.ఈ అధికారి స్పందన నిజాయితీ ఎంతవరకు ఉంటుందో వేచి చూడవలసి ఉంది

# రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అవకాశం కల్పిస్తే ఎన్నికల్లో పోటీ చేస్తా

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వండి..**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూసం కాళిదాస్**

**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ)** రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పోటీ చేసే అవకాశం కల్పిస్తే కార్పొరేటర్ గా పోటీ చేసి గెలుపొందుతానని బాబుల్ రెడ్డినగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ మునురుకాపు సంఘం అధ్యక్షులు భూసం కాళిదాస్ అన్నారు. డీలిమిటేషన్ లో భాగంగా నూతనంగా ఏర్పడిన కాటేదాన్ డివిజన్ నుంచి బరిలో ఉంటానన్నారు.ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూసం కాళిదాస్ మాట్లాడుతూ...తనకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు.40 ఏండ్లుగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,తో అనుబంధం ఉందని ఆయన గుర్తుచేశారు.నూతనంగా ఏర్పడిన కాటేదాన్ డివిజన్ ను కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే ఆశీర్వదిస్తే భారీ మెజార్టీతో గెలిచి ఎమ్మెల్యేకు బహుమతిగా ఇస్తానని స్పష్టం చేశారు.డివిజన్ లో బలమైన నేతగా ఉన్న 'నేను నాలుగు సార్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలుపులో నా వంతు కృషి చేశాను'అని ఆయన గుర్తుచేశారు. 'నాకు అవకాశం ఇస్తే బాబుల్ రెడ్డినగర్ మార్కండేయ నగర్ నేతాజీనగర్ వెంకటేశ్వరకాలనీ ప్రగతికాలనీలో బలమైన ఓటు బ్యాంకు ఉందని, దానిని ఉపయోగించుకొని డివిజన్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యంగా బాబుల్ రెడ్డినగర్ పరిసర ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద పోరాడి ఇటీవల నూతనంగా సీసీరోడ్లు,డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే సహకారంతో చేయించడం జరిగిందని గుర్తు చేశారు.



# ఏడుపాయల వనదుర్గ సాక్షిగాడసగరుల శక్తి ప్రదర్శన

## మెదక్ జిల్లాలో రాజకీయ సమీకరణాలకు కొత్త దిశ..
## సగర ఉప్పర ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం..





**రామయంపేట,జనవరి05(సూర్యరేఖ)** ఏడుపాయల వనదుర్గ ఆలయ ప్రాంగణం ఈసారి కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా, సామాజికరాజకీయ చైతన్యానికి వేదికగా మారింది. మెదక్ జిల్లా సగర ఉప్పర కులానికి చెందిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లకు సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమం,జిల్లాలో సగరులు పెరుగుతున్న రాజకీయ ప్రాభవాన్ని స్పష్టంగా చాటింది.జిల్లా వ్యాప్తంగా సగర బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావడం సంఘం బలాన్ని మాత్రమే కాకుండా, రాబోయే ఎన్నికలపై సగరుల దృష్టిని కూడా స్పష్టంగా ప్రతిబింబించింది.ఈ సభలో కనిపించిన ఐక్యత, క్రమశిక్షణ జిల్లాలోని ఇతర సామాజిక సంఘాలకు కూడా ఆదర్శంగా నిలిచింది.సగర సంఘం జిల్లా అధ్యక్షులు సందిల సాయిలు సగర మాట్లాడుతూ... మెదక్ జిల్లాలో సగర సంఘం తరపున ఇద్దరు సర్పంచులు ఐదుగురు ఉపసర్పంచులు,12 మంది వార్డు మెంబర్లు ఎన్నికవ్వడం చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు.ఇది యాదృచ్ఛికంగా వచ్చిన ఫలితం





కాదని,దీర్ఘకాలిక సంఘ నిర్మాణం, సామాజిక అవగాహన,ఐక్యత ఫలితమని ఆయన స్పష్టం చేశారు.సర్పంచులు ఉపసర్పంచులు,వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం ద్వారా ప్రజాసేవలో ఉన్నవారిని ప్రోత్సహించడమే కాకుండా,భవిష్యత్ నాయకత్వానికి సంఘం బలమైన సంకేతం ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇది కేవలం సన్మాన కార్యక్రమం కాదుడరాబోయే ఎన్నికలకు స్పష్టమైన సన్నాహక ఘట్టమనే చర్చ జిల్లాలో మొదలైంది. సగర సంగం జిల్లా అధ్యక్షులు సంధిల సాయిలు సగర,జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తు సగర,రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి రవి సగర,జిల్లా కోశాధికారి గ్యాప బాలకిషన్ సగర,జిల్లా స్థాయి నాయకుల సమన్వయంతో నిర్వహించిన ఈ సభ,సగర సంఘం ఇకపై రాష్ట్ర రాజకీయాల్లో మరింత స్పష్టమైన పాత్ర పోషించబోతోందనే సంకేతాలను ఇచ్చింది. ఆధ్యాత్మికతతో ప్రారంభమైన ఈ సమావేశం, సామాజిక చైతన్యంతో ముగియడం విశేషం.. సగరుల ఐక్యత,రాజకీయ దిశ,ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతడ ఈ మూడు అంశాల సమ్మేళనమే ఏడుపాయల సభగా నిలిచింది.జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాల్లో సగర సంఘం ఇకపై కీలక పాత్రధారిగా మారబోతోందనే అభిప్రాయం బలపడుతోంది.

## విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్

**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)** విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ నూతన సంవత్సరం-2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ...విశ్వకర్మ సమాజం దేశ అభివృద్ధిలో చేసిన సేవలు అమూల్యమైనవని,వారి సంప్రదాయాలు,సంస్కృతి కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా విడుదలైన ఈక్యాలెండర్ సమాజానికి శుభ సూచకంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నేతలు పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం




చేశారు.ఐక్యత, ఐశ్వర్యం,అభివృద్ధి లక్ష్యంగా విశ్వకర్మ సమాజం ముందుకు సాగాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు.

## అధికారులను సన్మానించిన ప్రజాప్రతినిధులు..




**నాగుల్ గిద్ద,జనవరి05(సూర్యరేఖ)** తాహసిల్దార్ సంగ్రం రెడ్డిని సోమవారం దామరగిద్ద నూతన సర్పంచ్ రాజు,ఉపసర్పంచ్ పండరి నాథరావు పాటిల్ ఆధ్వర్యంలో నాయబ్ తాహసిల్దార్ శివకృష్ణ,ఎంఈఓ మన్మథ కిషోర్లను పూలుశాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గణపత్రావు పటేల్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం..

**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుముల పరమేశ్వర్‌రెడ్డి**



**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)**సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రమీల రూ.2లక్షలు,సత్తు కన్నా రూ.60 వేలు జి.సత్యనారాయణకు రూ.60 వేలు,నితీష్ శ్రీవాణి రూ.60 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, తుమ్మల దేవిరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,గరిక సుధాకర్,లింగం,పూజారి హనుమంతు, మాశెట్టి రాఘవేంద్ర,కుసంగాల సతీష్ ముదిరాజ్, తలారి నర్సింగ్, నరసింహ కిషన్ నాయక్,నయీమ్, హరీష్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నేవీలో శిక్షణ పూర్తి చేసుకున్న యువకుడిని సన్మానించినఎస్సై కాశీపురం రామకృష్ణ




**నాగల్ గిద్ద,జనవరి05(సూర్యరేఖ)** భారత నేవిలో ఇటీవల ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళంకు చెందిన దిలీప్ ను సోమవారం నాగల్ గిద్ద ఎస్సై కాశీపురం రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో దిలీపును పూలు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ... యువకులు చెడు మార్గంలో పయనించకుండా మంచి ఆలోచన,లక్ష్యంతో ముందుకు వెళితే ఎలాంటి ఉద్యోగమైన సాధించవచ్చు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్పందన కరువు..

**భూసమస్యపై ఒక్కరైతు ఫిర్యాదు..**




**నిజాంపేట,జనవరి5(సూర్యరేఖ)** మండల తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ శ్రీనివాస్,ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయంలో రైతుల సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని రైతులు మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలన్నారు.మండలానికి సంబంధించి ప్రజావాణిలో మొదటి రోజు ఒక దరఖాస్తు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,మిషన్ భగీరథ ఏఈబిక్షపతి,ఇంచార్జ్ ఎంపీఓ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ రామంతాపూర్ లో పర్యటించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్





**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)** ఓల్డ్ రామంతాపూర్ లో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ గడప గడపకు సోమవారం పర్యటించారు.ప్రజా ప్రభుత్వం కార్యక్రమం రామంతపూర్ లో ఉత్సాహంగా సాగుతోంది.రామంతపూర్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ప్రతి గడపకు వెళ్ళి వారికి సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళు _న్నారు. ఓల్డ్ రామంతపూర్ ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య,రోడ్లు త్వరగా వేయించాలని కోరారు.ఈ సందర్భంగా మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ. సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మరియు అధికారులతో చర్చించి సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్,మల్లికార్జున దేవస్థానం చైర్మన్ నామ్ రాజిరెడ్డి,పూస సత్తయ్య, మొగిలి లింగం బెస్త భాస్కర్,అంగాల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, గాయత్రి గౌడ్ టాబ్బస్సుమ్ బేగం,ముత్యాల రవి, సుమంత్,రాజ్ కుమార్,శివసదన్,రఘువీర్ రెడ్డి, బుగ్గ పరమేష్ చిన్న,మమ్మద్ నయీమ్,చోటు బాయ్ బబ్లుగౌడ్ శివరాక్,ఎన్ఎస్ యుఐ సాయి, అరబింద్ యాదవ్ ఎండీ షఫీ,ఎండీ సిద్దిక్,ఎండీ. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఖమ్మం కార్యక్రమం

బీసీ భవన నిర్మాణానికి విజయం సాధించిన ఐదేళ్ల పోరాటం..

**ఖమ్మం,జనవరి05(సూర్యరేఖ)** బీసీ భవన నిర్మాణం కోసం 2020 సంవత్సరం నుంచి అలుపెరగని పోరాటం సాగించిన మద్దిశెట్టి సామేలు ప్రయత్నం ఫలించింది.అధికారులను కలుస్తూ, సమస్యను ప్రజా ఉద్యమంగా మార్చిన భాగంగా "ఛలో ఖమ్మం"కార్యక్రమం నిర్వహించి సోమవారం జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది. జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోచారి 2020లో ఇచ్చిన లేఖ ఆధారంగా,కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, సత్తుపల్లి తహసీల్దార్ కలిసి సత్తుపల్లి అయ్యగారుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 184/పి లో ఉన్న ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి కేటాయించారు.ఖాళీ స్థలం ఉన్నట్టు గుర్తించిన రెవెన్యూ అధికారులు ఈ విషయాన్ని కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా జిల్లా కలెక్టర్ కి నివేదించారు.ఈ సందర్భంగా ఖమ్మంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ఎన్సీపీ పార్టీఎన్డీఏ మహాకూటమి తరఫున బీసీ భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)కి అందజేసి,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.దీనికి స్పందించిన అధికారులు,బీసీ కార్పొరేషన్ శాఖకు ఈ స్థలాన్ని కేటాయించి,వారి ద్వారా భవన నిర్మాణ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.బీసీ కార్పొరేషన్ వారికి ల్యాండ్ హ్యాండోవర్ చేసి వారి నుంచి భవన నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఐదేళ్ల సుదీర్ఘ పోరాటం నేటితో విజయవంతంగా ముగిసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సత్తుపల్లి రెవెన్యూ అధికారులు,కల్లూరు ఆర్డీవో,సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్,స్థానిక శాసనసభ్యులు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు



తెలియజేస్తున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాస్ గౌడ్,పుట్టపర్తి హరిబాబు,ఈదుల రవి,బానోతు సీను నాయక్, కొంటె కృష్ణ,మచ్చగిరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం





కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్,లకు ధన్యవాదాలు తెలిపిన ఇందిరా

**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ కాలనీలో నివసించే ఇందిరా కొద్ది రోజుల క్రితం స్వల్ప అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న ఇందిరాకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.48 వేల చెక్కుని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా ఇందిరా ఇంటికి వెళ్లి అందించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి తాను స్వయంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఫైళ్లను పర్యవేక్షించి బాధిత కుటుంబాలకు ఎక్కువ మొత్తంలో డబ్బులు అందించే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటు న్నారని, అదేవిధంగా ఇందిరాకు ఇకపైన ఎటువంటి సహాయ సహకారాలు అవసరమున్న కార్పొరేటర్ గీతాప్రవీణ్ ని సంప్రదించాలని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండలరెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బీరప్పగడ్డ బాలు,చిన్న ముదిరాజ్,సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్....

**నిజాంపేట,జనవరి5(సూర్యరేఖ)**మండల పరిధిలో నగరం తండాలో గుగులోత్ రవి గత కొద్ది రోజుల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేనందును ఇట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ సుశీల,ఉపసర్పంచ్ నాజం కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,దృష్టికి తీసుకెళ్లగా సోమవారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో



లీలా గ్రూప్ సభ్యులు రాజు, విట్టల్,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో బీసీ బహుజన సర్పంచుల ఫోరం జిల్లా కమిటీ ఏర్పాటు..

సమాచారం సేకరణ పూర్తయ్యాక అధికారిక ప్రకటన..



**రామయంపేట,జనవరి05 (సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో వారం నుంచి పది రోజుల వ్యవధిలో బీసీ బహుజన సర్పంచుల ఫోరం జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారాం తెలిపారు.ఈ మేరకు జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన సర్పంచుల పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.సమగ్ర సమాచారం అందిన అనంతరం,గతంలో మాదిరిగానే బీసీ సర్పంచుల ఫోరాన్ని పునఃసంఘటితం చేసి,జిల్లా కమిటీని ఏర్పాటు చేసి సభ్యులకు పూర్తి బాధ్యతలు అప్పగించనున్నట్లు స్పష్టం చేశారు.గతంలో కాలాకల్ గ్రామ సర్పంచ్ నత్తి మల్లేశం బీసీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా పనిచేశారని గుర్తు చేశారు.ఇటీవల నూతన సర్పంచుల ఎన్నికలు పూర్తవడంతో కొత్త కమిటీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ పలువురు సర్పంచుల నుంచి వస్తున్నప్పటికీ,పూర్తి స్థాయి సమాచారం సేకరణ అనంతరమే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సమాచారం అందిన వెంటనే మెదక్ పట్టణంలో జిల్లా స్థాయి సర్పంచుల సమావేశాన్ని నిర్వహించి,బీసీ బహుజన సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిని అధికారికంగా నియమిస్తామని మెట్టు గంగారాం పేర్కొన్నారు.బీసీ వర్గాల హక్కుల సాధన,స్థానిక సంస్థల్లో సర్పంచుల సమస్యల పరిష్కారం, సమన్వయంతో పోరాటానికి ఈ ఫోరం కీలకంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎస్సీ కార్పొరేషన్ పెడమర్తి



**ఖమ్మం,జనవరి05(సూర్యరేఖ)** కల్లూరు మండలం పాయపూరు గ్రామపంచాయతీ చంద్యా తండా గ్రామంలో ఇటీవల ఆరోగ్యం కారణంగా ధరావత్ మంగ్యానాయక్ మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అతని ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలనేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ...ధరావత్ మంగ్య మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని,వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను తెలియజేశారు.వారి కుమారులు రామకృష్ణ,రవి. ఓదార్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వక్కలగడ్డ చంద్రశేఖర్,బానోత్ కృష్ణ రాథోడ్,నునాసావతు రాందాస్,నునసవతు నాగులు, అమృ,జగ్గయ్య పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో రోడ్లు మరమ్మత్తులు చేయించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)** వెంకట్ రెడ్డినగర్ డివిజన్ లోని వెంకట్ రెడ్డినగర్,వాసవినగర్ కాలనీలో కొన్ని సంవత్సరాలుగా మంచినీరు పైప్లైన్ ,డ్రైనేజీ లైన్లను తవ్వి సంబంధిత సిబ్బంది అధికారులు వదిలేశారు. రోడ్లన్నీ గుంతల మయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారు. కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సోమవారం రోడ్ల మరమ్మత్తులను గుంతలను పూడ్చి వేయించారు. సమస్యను దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వెంకట్ రెడ్డినగర్ వాసవినగర్ కాలనీలో రోడ్లు మరమ్మత్తులు గుంతలు పూడ్చివేయించిన ఆకారపు అరుణ్ పటేల్ కు ఆయా కాలనీలవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జలమండలి, మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం

## అక్కన్నపేటలో పోలీసుల అవగాహన కార్యక్రమం..

### వాహనదారులు,పాదచారులు జాగ్రత్తలు పాటించాలి..

### రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్




**రామయంపేట,జనవరి05(సూర్యరేఖ)**రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రత ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం అక్కన్నపేట గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాజాగౌడ్ ఆధ్వర్యంలో రామాయంపేట ఎస్ఐ బాలరాజు నేతృత్వంలో పోలీసులు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటరాజాగౌడ్ మాట్లాడుతూ...చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమని వివరించారు. అలాగే పాదచారులు రహదారి దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని,పిల్లలు వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని హితవు పలికారు.ఎస్ఐ బాలరాజు మాట్లాడుతూ... రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.పోలీసులు కేవలం జరిమా నాలకే పరిమితం కాకుండా,ప్రజల్లో చైతన్యం కల్పించడానికే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, వాహనదారులు,యువకులు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ..




**నిజాంపేట,జనవరి5(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం ఎస్సై రాజేష్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ పర్శరాములుగౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే అట్టి వారికి రూ.10 వేల జరిమానాతో పాటు కేసు నమోదు చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పోలీస్ శాఖ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయ్,అశోక్,హరీష్,ఏగొండ తదితరులు ఉన్నారు.

## జిల్లా,డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయండి..

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశం



**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సత్వరమే పార్టీ జిల్లా, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు.జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికల కంటే ముందే పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కమిటీల నిర్మాణంతోనే ఇది సాధ్యం అవుతుందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సోమవారం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ జిల్లాలో పార్టీ నిర్మాణం, డివిజన్ స్థాయిలో కమిటీ ఏర్పాటు,ఇతర అంశాల గురించి చర్చించారు.

## నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వండి

అన్ని ఏరియాల జీఎంలు,డైరెక్టర్ల,కు సూచన





**మందమర్రి,జనవరి05(సూర్యరేఖ)** సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని తగిన గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కె.వెంకటేశ్వర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయం నుండి ఆయన ఏరియాల జనరల్ మేనేజర్లు,క్వాలిటీ విభాగం అధికారులతో సోమవారం ప్రత్యేక సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేడు బొగ్గు మార్కెట్ లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఉందని,నాణ్యతా ప్రమాణాలు లేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని, కనుక బొగ్గు ఉత్పత్తి ప్రదేశం నుంచి మొదలుకొని వినియోగదారులకు పంపించే లోడింగ్ ప్రాంతం వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు,ఉద్యోగులు ప్రతి ఒక్కరూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.నాణ్యత ప్రమాణాల పాటింపుకు వివిధ ఏరియాల్లో తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (సీపీపీ) ఎ.మనోహర్,జనరల్ మేనేజర్(కోఆర్డినేషన్, మార్కెటింగ్)టి.శ్రీనివాస్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రభ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్ఐ రాజేష్



**నిజాంపేట,జనవరి05(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజేష్,చేతుల మీదుగా ఆంధ్రప్రభ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 88 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా ఆంధ్రప్రభ దినపత్రిక మారిందన్నారు. ఆంధ్రప్రభ పలు శీర్షికలు చదవడానికి ఎంతో ఆసక్తిగా ఉంటాయని ఆంధ్రప్రభ దినపత్రికతో పాటు స్మార్ట్ ఎడిషన్,యూట్యూబ్ ఛానల్,వెబ్ న్యూస్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నారని తెలిపారు.నిజాలను నిర్భయంగా రాసి ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకవస్తున్న ఆంధ్రప్రభ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సునీత,పరశురాంగౌడ్, సుధాకర్, రైటర్ రాజు, కానిస్టేబుల్ అశోక్, హరీష్, దయానంద్, ఏగొండ,రమేష్,ఆంధ్రప్రభ రిపోర్టర్ జీడి.చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ప్రమాదకర బాక్టీరియా, తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలి

జీవన్ సింగ్.



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి05(సూర్యరేఖ)**
ఢిల్లీలో వాతావరణ కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరి ప్రమాదకర బాక్టీరియా ఆందోళన కలిగిస్తుందని హైదరాబాద్ లో కూడా కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరే ప్రమాదం పొంచివుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన నివాస కార్యాలయంలో జీవన్ సింగ్ మాట్లాడుతూ. ఢిల్లీలో వాతావరణలో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిన కారణంగా జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ సైంటిస్టులు కొత్త ఆందోళన కలిగించే విషయాన్ని వెల్లడించారని తెలిపారు.ఢిల్లీ నగరంలో ఇండోర్ అవుట్డోర్ గాలి నమూనాల్లో యాంటీబయాటిక్స్కు లొంగని సూపర్ బగ్స్ (స్టాఫిలోకాకస్ బ్యాక్టీరియా) అధిక స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు జేఎన్యూ స్కూల్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ సైన్సెస్ పరిశోధకులు హిమాని కుమారి,మధురి సింగ్ నిర్వహించిన అధ్యయనంలో వసంత్ విహార్ స్లమ్,మునిర్కా మార్కెట్,జేఎన్యూ సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ వంటి ప్రాంతాల నుంచి గాలి నమూనాలు సేకరించిన ఫలితాలు ఆందోళన కలిగించాయన్నారు.గాలిలో స్టాఫిలోకాకస్ బ్యాక్టీరియా స్థాయి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ.హెచ్.ఓ)నిర్దేశించిన పరిమితి కంటే 16రెట్లు అధికంగా ఉందని,వారి,వారి అధ్యయనాలాల్లో 74 శాతం బ్యాక్టీరియా సింగిల్ డ్రగ్ రెసిస్టెంట్,36శాతం మల్టీ డ్రగ్ రెసిస్టెంట్గా గుర్తించారని,ఇది శీతాకాలంలో స్థాయి మరింత పెరుగుతుందని,మురికివాడలు,రద్దీ ప్రాంతాల్లో బ్యాక్టీరియా వ్యాప్తి ఎక్కువగా ఉందని గుర్తు చేసారు.ఈ సూపర్ బగ్స్ న్యూమోనియా,బ్లడ్ ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయని,వీటికి సాధారణ యాంటీబయాటిక్స్ పనిచేయకపోవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని జీవన్ సింగ్ హెచ్చరించారు.

## కాకతీయ టెక్నో పాఠశాల అనుమతిని తక్షణమే రద్దు చేయండి

కలెక్టర్ కు టీవీజెఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ వినతి..



**మంచిర్యాల,జనవరి05(సూర్యరేఖ)**విద్యార్థుల భద్రత, ప్రజాహితం దృష్టిలో ఉంచుకొని మండలంలోని కాకతీయ టెక్నో పాఠశాలకు ప్రభుత్వం అక్రమంగా జారీ చేసిన ఓపెనింగ్ పర్మిషన్ ను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి(టీవీజెఎస్)జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిఓ నెంబర్-1ప్రకారం నిబంధనలు ఉల్లంఘిస్తూ,కనీస మౌళిక సదుపాయాలు లేకుండానే,భవన నిర్మాణం పూర్తికాక ముందే, జాతీయ రహదారికి ఆనుకుని ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ అక్రమంగా ఓపెనింగ్ అనుమతి మంజూరు చేయడం సరైంది కాదన్నారు.భవనంలో తగినన్ని తరగతి గదులు,త్రాగునీటి సౌకర్యం, మరుగు దొడ్లు,ఆటస్థలం,అగ్ని ప్రమాద నివారణ చర్యలు,ప్రహరీ వంటి కనీస సౌకర్యాలు,భద్రతా చర్యలు లేక పోవడం బాధాకరమన్నారు.భవన నిర్మాణం పూర్తి కాక పోవడం,దీనికి తోడు జాతీయ రహదారి కి అనుకోని పాఠశాల భవనం ఉండడంతో విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఓపెనింగ్ అనుమతులకు పారదర్శకంగా విచారణ చేయాల్సిన మండల విద్యాధికారి నామ మాత్రంగా విచారణ చేపట్టి జిల్లా అధికారులకు నివేదిక అందచేశారని, మండల విద్యాధికారి నివేదిక ఆధారంగానే ఓపెనింగ్ అనుమతి మంజూరైందని ఆయన ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా మంజూరైన ఓపెనింగ్ పర్మిషన్ వెంటనే రద్దు చేసి,ఒపి అనుమతి వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నహీంబాయ్ ని సన్మానించిన మాజీ ఎంపీపీ..



**కామారెడ్డి,జనవరి05(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నహీం బాయ్ ని బిక్నూర్ మాజీ ఎంపీపీ తొగారి బైండ్లసుదర్శన్ సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ పెద్దలు నహీం భాయ్ మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పడాలని బైండ్ల సుదర్శన్ కు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్,సుధాకర్,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు అనర్ధాలపై అంశంపై సదస్సు





**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)** ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రామంతపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులు,టీచర్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు వాటి వల్ల వచ్చే అనార్థాలపై సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,మౌంట్ ఫోర్ట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ వర్గీస్,ఇంటలిజెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమావత్ రవి,సిపిఎం జిల్లా నాయకులు కోమటి రవి,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రేణుక, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం జయలత,లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలో అనేక రూపాల్లో మత్తు పదార్థాలు లభిస్తున్నాయని,వాటికి సంబంధించిన లక్షణాలను మరియు వాటి రూపాలను,ఒకవేళ వాటికి అలవాటు పడితే ఎలాంటి ఇబ్బందులు వస్తున్నాయో అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు మత్తు పదార్థాలకు మేము దూరంగా ఉంటామంటూ ప్రమాణం చేశారు.అంతేకాకుండా టెన్త్ క్లాస్ చదివే విద్యార్థులకు ఎగ్జామ్ నందు రాయవలసిన మెలకువలు మరియు మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రయాణి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గోసుల విజయకుమార్ రాజుగౌడ్, రవీందర్రావు,అనుగుల కిరణ్ కుమార్ గోలి కృష్ణయ్య, రఘుప్రకాష్,పిల్లి వెంకటేశ్వర్లు భీష్మాచారి, కుమారస్వామి పాల్గొన్నారు.

# భూమి ఇస్తామని మోసం చేసి తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని ఆందోళన







**దేవాపూర్ లో సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు టెంట్ వేసి బాధితుల ధర్నా..**

**కాసిపేట,జనవరి05(సూర్యరేఖ)** భూమి ఇస్తామని చెప్పి మోసం చేసి తీసుకున్న రూ.20లక్షల డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాసిపేట మండలంలోని దేవాపూర్ లో సీపతి రంజిత్ కుమార్ అనే వ్యక్తి ఇంటి ముందు మంచిర్యాల ఎంసీసీ శ్రీనివాస కాలనీకి చెందిన చీపిరిశెట్టి సుధాకర్ తన కుటుంబంతో ఆందోళనకు దిగారు.డబ్బులు తీసుకున్న సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు కుటుంబంతో సహా టెంట్ వేసి మరీ బైఠాయించి ధర్నాకు దిగారు.2020లో సీపతి రంజిత్ కుమార్ భూమి అమ్ముతామని చెప్పి రూ.20 లక్షలు తీసుకొని మోసం చేశాడన్నారు.డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగగా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు.మా కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని,డబ్బులు ఇచ్చే వరకు తిరిగి వెళ్లమని బాధిత కుటుంబీకులు సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు.తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించమని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు చేరుకొని పోలీస్ స్టేషన్ కు ఇరువురిని పిలిపించి మాట్లాడుతామని,అప్పటి వరకు ఆందోళన విరమించాలని చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత కుటుంబీకులు చీపిరిశెట్టి సుధాకర్,అనసూర్యలు మాట్లాడారు.. 2020లో శ్రీనివాస గార్డెన్ వద్ద భూమి ఉందని, భూమి అమ్ముతామని చెప్పి రూ.20 లక్షలు దేవాపూర్ కు చెందిన సీపతి రంజిత్ కుమార్ తీసుకున్నట్లు తెలిపారు.డబ్బులు ఇచ్చి రాయించుకున్న పత్రాలు తిరిగి ఇస్తామని రాసి ఇచ్చిన మొత్తం పత్రాలను ఒప్పంద పత్రాలు సాక్షాలతో సహా చూపించారు. సింగరేణిలో పదవి విరమణ పొందగా వచ్చిన డబ్బులను మొత్తం పిల్లల భవిష్యత్తు కోసం భూమి కొనుగోలు చేసేందుకు సీపతి రంజిత్ కుమార్ కు అందించినట్లు తెలిపారు. కాని భూమి ఇవ్వకుండా తిప్పించుకుంటున్నారని, తర్వాత మోసపోయామని గ్రహించినట్లు తెలిపారు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని చెప్పగా అసలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు,అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు కొండ వెంకటేష్,శృతి పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం






**చెన్నూర్, జనవరి05(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో సోమవారం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్,లకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఎంపిడిఓ జి.సత్యనారాయణ మాట్లాడుతూ... నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులు,అధికారులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని,అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకొని వెళ్లాలని తెలియజేశారు. అనంతరం జైపూర్ మండలంలోని పలు అభివృద్ధి పనుల గురించి సర్పంచులకు వివరించారు.ఇట్టి కార్యక్రమంనకు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరై అందరికీ పరిచయం చేసుకోవడం జరిగింది. తర్వాత, నూతన సర్పంచులను శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.సత్యనారాయణ, తహశీల్దార్ వనజరెడ్డి, డిఈఏ.విద్యాసాగర్,ఎంపీఓ శ్రీపతి బాపురావు ఏఈ పిఆర్ బి.రాజ్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి,వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు వేముల స్రవంతి జి.శ్రీనివాస్ రెడ్డి,ఎండీ.ఫయాజ్ కే.వినోద కే.మనోహర్,టి.తిరుపతి,ఏ.స్రవంతి ఆర్. రామన్న వి.సుధ,పి.రాజశేఖర్,జే.సరస్వతి, టి.అంజన్



గౌడ్, బి.వెంకటేష్,డి.స్వప్న,జే.లక్ష్మి గారలు పంచాయితీ కార్యదర్శులు,ఇజిఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది,పాత్రికేయులు,గ్రామ ప్రజలు హాజరైనారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో ధన్వాడవాసి యువ రచయిత మొల్క మోళ్ళ బాలకృష్ణగౌడ్..

**కాంస్య పతకంతో బాలకృష్ణగౌడ్ కు సన్మానం..**




**ధన్వాడ,జనవరి05(సూర్యరేఖ)** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని కవితా పఠనం చేసినందుకుగాను ధన్వాడ గ్రామానికి చెందిన యువ రచయిత రంగస్థల నటుడు బాలకృష్ణగౌడ్ కాంస్య పతకంతో సన్మానించబడ్డారు.ఈ యొక్క బృహత్తరమైన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుతో సహా ఇతర రాష్ట్రాల గవర్నర్లు,ఎంపీలు ఎమ్మెల్యేలు,వివిధ రాజకీయ ప్రముఖులు మన దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల తెలుగు సాహిత్యాభిమానులే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా తెలుగు సాహిత్య ప్రియులు తరలివచ్చారు. తెలుగు భాష పరిరక్షణకు,సాహిత్య విజ్ఞానానికి,సాంస్కృతిక కళారంగానికి ప్రపంచ తెలుగు మహాసభలు దోహదపడ్డాయని అందులో రచయితగా పాల్గొనడం గౌరవంగా,అదృష్టంగా భావిస్తున్నట్లు మోల్కమోళ్ళ బాలకృష్ణ గౌడ్ తెలిపారు.ధన్వాడలోని పలువురు సాహిత్యాభిమానులు తెలుగు ప్రపంచ మహాసభల్లో ఎం.బి.కృష్ణగౌడ్ పాల్గొనడం గర్వకారణమని తనకి సాహిత్య పరంగా,కళల పట్ల ఉన్న అభిరుచిని ప్రశంసించారు.

## జిల్లాలో మండలాల వారీగా రైతులకు అందుబాటులో ఉన్న యూరియా బస్తాలు..

**నారాయణపేటజిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్**




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి05 (సూర్యరేఖ)** జిల్లాలోని మండలాల వారిగా నిల్వగల యూరియా బస్తాలు అందు బాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దామరగిద్ద మండలంలో -1199, ధన్వాడ మండలంలో -1582,కోస్గి మండలంలో -2731,కృష్ణ మండలం లో- 1714,మద్దూరు మండలంలో-1780, మాగనూర్ మండలంలో 4149,మక్తల్ మండలంలో7413,మరికల్ మండలంలో -2219, నారాయణపేట మండలంలో -3376,నర్వ మండలంలో -2691, ఉట్కూర్ మండలంలో-1089, మొత్తం -29943, (మార్కెఫెడ్ లో మరో 38045 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని) వచ్చే మూడు నెలల కు జిల్లాకు అవసరమైన యూరియా కొరకు,పై అధికారులకు నివేదిక పంపడమైనదని ప్రతివారం జిల్లాకు అవసరమైన మేర యూరియా కేటాయించ బడుతుందని, మండలాల్లో వేసిన పంటల ఆధారంగా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని,రైతులు యూరియా గురించి ఆందోళన చెందకుండా,వారి అవసరం మేరకు యూరియా కొనుగోలు చేయాలి. డీలర్లు అధికారుల ఆదేశాలు పాటిస్తూ రైతులకు యూరియా పంపిణీ చేయాలి.అధికారులు సరైన ప్రణాళికలు వేస్తూ అర్హులైన రైతులకు సరిపడే యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు

## ప్రధాని నరేంద్రమోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..

**బోహిని దర్శన్**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి05(సూర్యరేఖ)** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్ తెలిపారు.ఈ సందర్భంగా బోహిని దర్శన్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి కూడా భారత ప్రధాని నరేంద్రమోదీపై కూనంనేని సాంబశివరావు వాడిన భాష అత్యంత దురదృష్టకరమని,ఆక్షేపణీయమని,కనీస సంస్కారం లేకుండా మాట్లాడటం వారి నైతిక పతనానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత్ వైపు ప్రపంచ దేశాలన్నీ గౌరవంగా చూస్తున్న తరుణంలో ఇక్కడి నాయకులు ఇలాంటి నీచమైన విమర్శలు చేయడం దేశ ప్రతిష్టను దిగజార్చడమే అని అన్నారు.రాజకీయ ఉనికి కోసం మోదీని తిట్టడం మానకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# కామారెడ్డి జిల్లా పర్యాటకానికి కొత్త శోభ

**కౌలాస్ కోట,నిజాంసాగర్,నాగన్న(మెట్ల)బావిని పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దుతాం..**
**రూ. 9.97 కోట్లతో నిజాంసాగర్ వద్ద ఎకో-టూరిజం అభివృద్ధి..**
**కౌలాస్ కోట పునరుద్ధరణకు రూ.5 కోట్ల ప్రతిపాదనలు..శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి..**




**కామారెడ్డి,డిసెంబర్05(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం లో కౌలాస్ కోట,నిజాంసాగర్ పర్యాటకాభివృద్ధిపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ. జుక్కల్,ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 లోని సీబీడ్ (ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్) ఉప-పథకం కింద 2025 సంవత్సరంలో కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ వద్ద ఎకో-టూరిజం అభివృద్ధికి రూ. 9.97 కోట్లతో ఎకో టూరిజం పనులు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. నిజాంసాగర్ సహజసిద్ధ ప్రకృతి అందాలను కాపాడుతూ,ఒక స్థిరమైన,పర్యావరణ అనుకూల పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని,ప్రస్తుతం ఈ పనులు పురోగతి లో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిధులతో 17 పర్యావరణ అనుకూల మాడ్యులర్ కాటేజీలు, రెస్టారెంట్,డైనింగ్ సౌకర్యాలు స్పా, వెల్నెస్ సెంటర్, సుందరమైన ప్రవేశ ద్వారాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం ల్యాండ్‌స్కేపింగ్, పాదచారుల మార్గాలు,ఇతర ప్రాథమిక మౌలిక సదుపాయాల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు.

## మేడారం జాతరకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం..

**అసెంబ్లీహాల్ లో ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రులు సీతక్క,కొండ సురేఖ**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి05(సూర్యరేఖ)**మేడారంలో జరగబోయే సమ్మక్కసారలమ్మ జాతరకు రాష్ట్ర క్రీడా,పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఆహ్వానించారు.అసెంబ్లీ హాల్ లో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ లు ఇద్దరూ స్వయంగా ఆహ్వాన పత్రికను మంత్రి వాకిటి శ్రీహరికి అందజేశారు.ఈ నెల 29న,ప్రారంభం కానున్న ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరకు రావలసిందిగా మంత్రి శ్రీహరికి ఆహ్వానం పలికారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి..

**ఎన్ఎస్‌యూఐ నాయకులు బి.మహేష్ గౌడ్**



**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని ఎన్ఎస్‌యూఐ నాయకులు బి.మహేష్ గౌడ్ అన్నారు.సర్కిల్ పరిధిలోని ఆదర్శకాలనీలో జలమండలి జనరల్ మేనేజర్ సాయిలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి డ్రైనేజీ,వాటర్ లీకేజీలకు సంబంధించిన సమస్యను తెలియపరిచారు.ఈ సందర్భంగా సాయిలక్ష్మికి సమస్యను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆదర్శకాలనీలోని డ్రైనేజ్,వాటర్ లీకేజ్ సంబంధించిన సమస్యను తెలియపరిచామని అన్నారు.అందుకు జలమండలి జీఎంను సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ మాయ కన్నా.. ప్రభుత్వ బడుల ప్రతిభ మిన్న






**చెన్నూర్,జనవరి05(సూర్యరేఖ)** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు చేపడుతున్న వినూత్న కార్యక్రమాలలో భాగంగా నేడు ప్రాథమిక పాఠశాల భీమారంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో తయారుచేయించిన ప్రతి విద్యార్థుల చిత్రపటాలతో కూడిన పాఠశాల క్యాలెండర్ ను సోమవారం భీమారం మండల విద్యాధికారి జి.శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సదాలక్ష్మి కుమారస్వామి పరిమళ,విద్యార్థుల తల్లిదండ్రులు,ఎంఆర్సి స్టాఫ్ సునీల్,సాగర్ పాల్గొన్నారు.

# నిజాంపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా భాను ప్రకాష్ రెడ్డి నియామకం



భాను ప్రకాష్ రెడ్డి సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు..

**నిజాంపేట,జనవరి05(సూర్యరేఖ)** మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా నందగోకుల్ గ్రామానికి చెందిన భాను ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా చల్మెడ గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,లను మండలం లోని సర్పంచ్ లు ఎక్కగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన ఎన్నికైన నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని ఉపాధ్యక్షులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ. నాపై నమ్మకం ఉంచి నాకు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు నాతోటి సర్పంచ్,ఉపసర్పంచ్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మండల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి మాట్లాడుతూ... మండలంలో కాంగ్రెస్ పార్టీ10మంది సర్పంచులతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా ఉన్న మండలాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని,ఇదే స్ఫూర్తితో మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,బాల్రెడ్డి,సర్పంచులు రామచందర్ నాయక్, బాబు నాయక్,నాయకులు మధుసూదన్ రెడ్డి, లింగం గౌడ్,సూరా రాములు,మంగలిపల్లి రమేష్,ఆకుల బాలయ్య,హనుమంత్ రెడ్డి,సురేష్, నజం,మధు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జనవరి05(సూర్యరేఖ)**ఓల్డ్ మల్లాపూర్ లోని బీసీ ఏరియా మైనారిటీ బస్తీలో రూ.22 లక్షలతో డ్రైనేజి లైను పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్,తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఓల్డ్ మల్లాపూర్ లోని పలు బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు, వాటిని దశల వారిగా పరిష్కరిస్తానని ఓల్డ్ మల్లాపూర్ వాసులకు హామీ ఇచ్చారు.ఆయా బస్తీలలో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్,స్థానిక నాయకులు,బస్తి వాసులు,ఎస్వీ శివకుమార్,తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్,కటర్ల భాస్కర్,తండా వాసుగౌడ్, నెలట్ల శ్రీనివాస్ గౌడ్,ఉస్మాన్,అల్లాడి కృష్ణయాదవ్,ఉమ రాణి,పావని గణేష్, గడ్డం కృష్ణ,రాపోలు శ్రీనివాస్, రాజేష్ గౌడ్,నరహరి గౌడ్,శ్రీశైలం రఘు అశు,సాబేర్ అలీ,లక్ష్మణ్,అంజద్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్..



**మందమర్రి,జనవరి05(సూర్యరేఖ)**మందమర్రి మండలంలోని మామిడిగట్టు గ్రామపంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్యను సర్పంచ్ దివ్య - సతీష్ పరిష్కరించి గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు.సోమవారం గ్రామంలోని నాలుగో వార్డ్ లో తాగునీరు సరఫరా చేసే బోర్ మోటర్ కు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరించి శాశ్వత పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ...గత కొద్ది రోజులుగా బోరు మోటర్ చెడిపోయి గ్రామస్తులకు నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. గ్రామస్తులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే బోరుకు మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తీసుకువచ్చానని తెలిపారు.గ్రామంలో ప్రజల ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి పాటు పడతానని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యను తీర్చి స్పందించిన చర్యల పట్ల స్థానిక గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దుర్గం సరోజన,వార్డు మెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీసిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ వారి-2026 డైరీని ఆవిష్కరించిన మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** శ్రీసిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో 2026 డైరీని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, లు సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్ కాసర్ల మహేందర్ రెడ్డి,డైరెక్టర్లు గుర్రం శంకర్ రెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి,గుర్రం రఘుమారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వ్యాపార రంగంలో నాణ్యతతో పాటు సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్న శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ సంస్థ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. 2026 డైరీ ప్రజలకు ఉపయోగపడే విధంగా రూపొందించడంపై సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ముసాయిదాపై కమిషనర్ రామచంద్రరావుపై ఆగ్రహం వ్యక్తం





**ఖమ్మం,జనవరి05 (సూర్యరేఖ)** మున్సిపాలిటీలో ముసాయిదాను వెంటనే సవరించాలని ఓటర్ లిస్ట్ లో ఉన్న తప్పులను సవరిస్తూ తెలుగులో ఓటర్ లిస్టులు ముదిరించాలని అఖిల పక్షం నాయకులు మునిసిపల్ అధికారులకు తెలియజేశారు. కల్లూరులోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఓటర్ల జాబితా ముసాయిదాపై అఖిలపక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది ఈ ముసాయిదాన్ని వెంటనే సవరించకపోతే ఆందోళన చేయబడతామని అఖిల పక్ష నాయకులు తెలియజేశారు. కల్లూరులోని మున్సిపాలిటీలో ఓటర్ల జాబితా ముసాయిదాపై అఖిలపక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలువురు రాజకీయ నాయకులు ముసాయిదాపై కమిషనర్ రామచంద్రరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులు 18,864 కాగా అవి23 పోలింగ్ కేంద్రాలు,వార్డుల వారీగా విభజన ప్రక్రియలో తప్పులు తడకలు తోపాటు ఓట్లు డబల్ ఉండటం జరిగిందని వాటన్నిటిని సవరించాలని అఖిలపక్ష నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ ని డిమాండ్ చేశారు. ఒక వార్డులో ఓట్లు మరో వార్డులోకి ఓట్లు ఇంకో వార్డులోకి వెళ్ళటంతో గజిబిజిగా ఓటర్ల జాబితా ఉందని,ఇది ఎలా సాధ్యమని అంటూ కమిషనర్ ను కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన నరసింహారావు, న్యాయవాది రావనరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్కినేని రఘు, నాయకులుతో పాటు పలు రాజకీయ ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డుల్లో కూడా ఓటర్ల జాబితా తికమకగా ఈ ముసాయిదా ఎన్నికల్లో ముప్పు తిప్పలు పెట్టేటట్టుగా ఉందని ఓటర్లు ఇబ్బంది పడతారని కావున ఈ జాబితాను సవరించాలని డిమాండ్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ పార్లమెంటు ఓటర్ల జాబితా వలె ఉండాలని కొన్ని ఓట్లు డబల్ ఉన్నాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్షంలో పలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మేనేజర్ నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా,దేవి,లక్కినేని రమేష్,దార రంగ,జాబిశెట్టి శ్రీనివాసరావు,దోమల రాజు,యాస శ్రీకాంత్,ధరావత్ మోహన్ నాయక్,20 వార్డులలో ఉన్న అధికార ప్రతిపక్ష వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

# ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు






**శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక సమావేశం..**

**అధ్యక్షులు మోంద్ర నర్సింహా**

**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ)** చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీప్రణవ భక్త సమాజం హైదర్ గూడ వారి ఆధ్వర్యంలో జరుగబోయే మహాశివరాత్రి మహోత్సవాల కార్యక్రమాల ఏర్పాట్ల కోసం శివాలయంలో అధ్యక్షులు మోంద్ర నర్సింహా అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక విషయాల పై చర్చించారు. ప్రధానంగా మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఉదయం 4 గంటలకు గణపతికి అభిషేకం గణపతి హోమం యజ్ఞంతో ప్రారంభమై 15వ తేదీన ఆదివారం మహాశివరాత్రి శివునికి అభిషేకాలు 16వ తేదీన దేవాలయం మొత్తం పూలతో అలంకరణ సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. మూడు రోజులు నిత్యం నిరంతరం భజనలు జాగరణ కార్యక్రమాలు జరుగనున్నట్లు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అవంతరాలు కలగకుండా ఏర్పాట్లు ఘనంగా చేయుట కొరకు అందరూ కలిసి తీర్మానం చేశారు. శ్రీ ప్రణవ భక్త సమాజం ఉపాధ్యక్షులు సనివేల్లి కృష్ణ,బర్ల మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ కోశాధికారి ఎస్బీ హరినాథ్, కార్యదర్శి కొండమీది హరినాథ్,ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వర్ రావు,మోంద్ర కొమురయ్య,సీనియర్ జర్నలిస్ట్ మ్యాడం మధుసూదన్,గుమ్మకొండ పెంటారెడ్డి సనివేల్లి జయానంద్ రెడ్డి,సాబాద విజయ్ కుమార్ మోంద్ర అయిలయ్య,పెంటల సుధాకర్ రెడ్డి, కాకులారం కృష్ణ,కుక్కునూరి కిరణ్ చారి చెట్టిగారి చిన్న,సులిగే విజయ్ కుమార్ కొండమీది నర్సింగ్ రావు సోమారం సురేష్,సులిగే మహేందర్,కాడెం శివ కుమార్,తుల్జగారి శ్రీరాములు,రావుల జగన్, ఎల్.వెంకటేష్,కైల ప్రకాష్ రెడ్డి,కొండమీది లింగం సులిగే అశోక్,రమేష్,సార వెంకటేష్,కాడెం నర్సింగ్ గౌరిగే రాజు,విజయ్ రావుత్, నరేందర్, గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ఇద్దరు పిల్లల నిబంధనను ప్రభుత్వం రద్దు చేసింది

**- నాగారం వేణుగౌడ్**

**నాంపల్లి,జనవరి05(సూర్యరేఖ) :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను సులభతరం చేయడానికి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018కి సవరణలను ప్రభుత్వం ప్రతిపాదిస్తోందని,స్థానిక ఎన్నికలకు ఇరువురు పిల్లలే ఉండాలనే నిబంధనను తొలగిస్తూ తెలంగాణ అసెంబ్లీ బిల్లును ఆమోదించిందని ప్రముఖ న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గుడిమల్కాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణుగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నాగారం వేణుగౌడ్ మాట్లాడుతూ..శాసనసభ తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు,2026తో సహా నాలుగు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించిందని,ఈ బిల్లు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయకుండా నిరోధించే సుదీర్ఘకాలంగా ఉన్న ఇరువురు పిల్లల నిబంధనను ప్రభుత్వం రద్దు చేస్తుందన్నారు. రాష్ట్రంలో తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు,ఇది భర్తీ రేటు కంటే తక్కువగా ఉందని,నిబంధన అమల్లోకి వచ్చి దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ప్రభుత్వం దానిని సమీక్షించిందని,ప్రజల ధోరణులలో గణనీయమైన మార్పులు వచ్చాయని నాగారం వేణుగౌడ్ అన్నారు. తెలంగాణలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలల్లో ప్రస్తుతం సంతానోత్పత్తి రేటు 1.7గా ఉందని ఇది 2.1 భర్తీ రేటు కంటే తక్కువగా ఉందని,సంతానోత్పత్తి రేటు ఇదే స్థాయిలో కొనసాగితే రాష్ట్ర దీర్ఘకాలిక జనాభా సమతుల్యతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నాగారం వేణుగౌడ్ ఆందోళన వ్యక్తం చేసారు. తగ్గుతున్న సంతానోత్పత్తి రేటును పరిష్కరించడానికి,స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను సులభతరం చేయడానికి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018కి సవరణలను ఆమోదిస్తూ స్థానిక ఎన్నికలకు ఇరువురు పిల్లల నిబంధనను తొలగిస్తూ తెలంగాణ అసెంబ్లీ బిల్లును ఆమోదించిందని నాగారం వేణుగౌడ్ అన్నారు.



## ప్రజావాణి కి 22 ఫిర్యాదులు..

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి05 (సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నార్సింగి అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




**నారాయణపేట,జనవరి05(సూర్యరేఖ) :** తెలంగాణ నార్సింగి ఆఫీసర్స్అసోసియేషన్ క్యాలెండర్ నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్,సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆసుపత్రికి వచ్చే పేద మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నార్సింగి సిబ్బందిని అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్య క్రమంలో ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ,డాక్టర్ రాఘవేందర్,మెడిసిన్ హెచ్ఓడి నజ్మ,పాథాలజీ హెచ్ఓడి సుందరీ దేవీ, నార్సింగి సూపరింటెండ్ కల్పన,యూనియన్ ప్రెసిడెంట్ కవిత ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ షబ్బీర్,జనరల్ సెక్రెటరీ రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ హనుమంతు,విజయ్ కుమార్, ఈసీ మెంబర్స్ అనసూయమ్మ,నారాయణమ్మ,అచ్యుత్ రెడ్డి,పల్లవి కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,ముస్తఫా,దీక్షిత్, ఆంజనేయులు వినోద్ పర్వీన్ జమున తదితరులు పాల్గొన్నారు.

## తోకల శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు




**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ)** నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలపై బీజేపీ నాయకులు మరింత పటిష్టంగా పోరాడాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేయాల ని సూచించారు. సోమవారం డివిజన్ కు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు,యువకులు తోకల శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నూతన సంవత్సరంలో బీజేపీ పార్టీ బలోపేతానికి పని చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ బీజేపీ పార్టీ ఆవశ్యకతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బబ్లూ,ఎల్వీ రెడ్డి, అడికే శివ,రాజవర్ధన్ రెడ్డి,పృథ్వీ రాజ్,ఎన్ను శంకర్ రెడ్డి,బొల్లా రామ కృష్ణ అమరేందర్ రెడ్డి,కృష్ణారెడ్డి,సురేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగల్ గిద్ద ఎస్సైని కలసిన నావి సైనికుడు



**నాగల్ గిద్ద,జనవరి05(సూర్యరేఖ) :** మోర్గి కూడాలి వాద్ద ఉన్న పోలీస్ స్టేషన్ కు నావిలో ఉద్యోగం సాధించి సోమవారం నాగల్ గిద్ద ఎస్సై కాశీపురం రామకృష్ణకు కృతజ్ఞత తెలపడం కోసం రావడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దిలీప్ సోషల్ మీడియాలో కాశిపురం రామకృష్ణకు పరిచయం చేసుకొని ఆర్థిక సాయం కోసం రామకృష్ణకు సంప్రదించడంతో సాయం పొందిన దిలీప్ కృతజ్ఞత తెలుపడం కోసం నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్ వచ్చిన దిలీప్ కు ఎస్సై కి కృతజ్ఞత తెలిపారు. అందుకు పోలీసులు నావి సైనికుడు దిలీప్ కు అభినందనలు తెలిపారు.

# శబరి యాత్రకు తరలిన స్వాములను సన్మానించిన తోకల శ్రీనివాస్ రెడ్డి







**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ)** అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రను సురక్షితంగా జరుపుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శాంతినగర్ దేవాలయంలో 41రోజుల అయ్యప్ప దీక్ష విజయవతంగా పూర్తి చేసుకొని ఇరుముడి పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇరుముడి కార్యక్రమంలో భాగంగా శబరి మలై అయ్యప్ప స్వామి దేవాలయానికి బయల్దేరిన డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ అయ్యప్ప స్వాములను ఘనంగా శాలువాతో సత్కరించి స్వాములను సాగనంపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురు స్వామి రవీందర్ స్వామి,బల్ల శ్రీధర్ స్వామి,చందు స్వామి,సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బీఆర్ఎస్ కు చెందినవారే..!

కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండి ఉంటే ఎంతో అభివృద్ధి జరిగేది..
రంగారెడ్డి జిల్లా ఉనికిని ప్రశ్నార్థకం చేసేందుకు కుట్రలు..
కనీసం జిల్లా మంత్రి లేకపోవడం బాధకరం..
నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి..
ఏళ్లతరబడి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలి..
రంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు
కొండకళ్ల ప్రభాకర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**రాజేంద్రనగర్,జనవరి05(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తమ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడే కాదని. ఇటీవల స్పీకర్ సైతం అదే తెలియజేశారని రంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకళ్ల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.స్థానిక ఎమ్మెల్యే కేవలం తమ స్వలాభం కోసం పార్టీ మారినట్లుగా రాజకీయ నాటకాలు వేస్తున్నారని మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లా ఉనికిని ఎలాగైనా కనుమరుగు చేయాలనే ఆలోచన సరైంది కాదని ఆయన వ్యాఖ్యానించారు.సోమవారం అత్తాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఉనికిని కాపాడాలని అన్నారు. రంగారెడ్డి జిల్లాకు కాంగ్రెస్ మంత్రిని నియమించకపోవడంతో అభివృద్ధిలో వెనుకబాటుకు గురవుతుందని వివరించారు. రంగారెడ్డి జిల్లా దేశంలో అధిక ఆదాయాన్ని సృష్టించేదని ఆదాయాన్ని సమకూర్చడంలో మొదటి స్థానంలో జిల్లా ఉండేదని అన్నారు. అలాంటి జిల్లాకు మంత్రిని నియమించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.రంగారెడ్డి జిల్లాలో నిధులు తీసుకొని వేరే జిల్లాకు కేటాయిస్తూ అక్కడ అభివృద్ధిని చేస్తూ ఇక్కడ అభివృద్ధిని పక్కన పెట్టినట్లు వివరించారు.ఈ జిల్లాకు మంత్రి ఉంటే అలాంటి సమస్యలు తలెత్తవని అన్నారు.అడిగే వారు లేకపోవడం వల్లనే సమస్య ఎదురవుతుందని జిల్లాను విభజించి హైదరాబాద్ లో కలుపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఆ ఆలోచనను విరమించుకోవాలని సైబరాబాద్ లోనే రంగారెడ్డి జిల్లాను కొనసాగించాలన్నారు.హైదరాబాద్‌కు 150 డివిజన్లు,సైబరాబాద్ 100,రాచకొండకు 100 డివిజన్లను విభజించడం సరైంది కాదని,అన్ని ప్రాంతాలకు సమానంగా డివిజన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ డివిజన్లను సైబరాబాద్ లోనే కొనసాగించాలని హైదరాబాద్ లో కలుపొద్దని రాజేంద్రనగర్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నాడని వివరించారు. ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యే కాదని స్వలాభాల కోసం ఆయన పార్టీ మారుతాడని అన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండి ఉంటే రాజేంద్రనగర్ అభివృద్ధి జరిగేదని,బీఆర్ఎస్ పార్టీ ఫండ్‌కు ఎమ్మెల్యే నుంచి నిధులు కేటాయించడం జరుగుతుందని, అదే ఇందుకు నిదర్శనమన్నారు. ఇదే ఆయన బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిగా గుర్తింపుగా భావించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మంత్రి,ఎమ్మెల్యే లేక అభివృద్ధిలో కుంటుపడిందని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకే అవకాశం ఇవ్వాలని,ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఇస్తే సహించేది లేదన్నారు.రాజేంద్రనగర్ నుంచి ప్రభుత్వ కార్యాలయాలను తరలించేందుకు కుట్రలు జరుగుతున్నాయని అలా జరగనివ్వకుండా కాంగ్రెస్ తరపున పోరాటాలే చేస్తామని హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లాను కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్ల విస్తీర్ణం ఈక్వల్ ఉండాలని,పాలన సౌలభ్యం పేరుపై డివిజన్ ల విభజన సరిగా జరగలేదన్నారు.1995 యాక్ట్ ప్రకారం జరగాలని డిమాండ్ చేశారు.మూడు కార్పొరేషన్ లు ఎల్ బినగర్ మహేశ్వరం రాజేంద్రనగర్ శేరిలింగంపల్లి కార్పొరేషన్ చేయాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రంగారెడ్డికి పెద్ద పీఠ ఉండేదని గుర్తు చేశారు.డీసీసీ పదవిని వెంటనే ప్రకటించాలన్నారు.30-40 ఏళ్ల నుంచి జండా మోసిన నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు.పార్టీ కష్ట కాలంలో పనిచేసిన నాయకులను గుర్తించాలని,నిన్నగాక మొన్న వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పదవులు డైరెక్టర్ పదవులు ఇవ్వడం భావ్యం కాదన్నారు.ఎమ్మెల్యే,ఎంపీ,జిల్లా మంత్రి డిసిసిలు ఎవరికి లేవన్నారు.ఐదు డివిజన్లలో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.సన్న బియ్యం,విద్యుత్,రుణమాఫీ,ఉచిత బస్సు పథకాలు ప్రజలను ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయన్నారు.రాష్ట్ర అభివృద్ధికి 18 గంటలపాటు సీఎం రేవంత్ రెడ్డి వర్క్ చేస్తున్నారన్నారు.సీఎంను తిట్టే వారిపై భౌతిక దాడులు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బి-బ్లాక్ మహమ్మద్ అబ్దుల్ ఖాళీద్,డివిజన్ మాజీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,డీసీసీ సెక్రటరీ ఎంఏ నయీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్**

**మంచిర్యాల,జనవరి05(సూర్యరేఖ) :** జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని సంక్షేమ వసతిగృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు.సోమవారం వసతి గృహాల సంక్షేమ అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ..షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదులు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని,వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు తయారుచేసిన 2026 నూతన సంవత్సరం గ్రీటింగ్ కార్డులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య,అన్ని శాఖల అధికారులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ డబ్ల్యూఓ ధర్మానంద్ గౌడ్,డి.చందన,కుమారస్వామి,వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.



## హైమావతి,విద్యార్థులు పల్లవి, చైతన్యలకు అభినందనలు




**నారాయణపేట,జనవరి05(సూర్యరేఖ) :** వృత్తి నిబద్ధత-సామాజిక బాధ్యత అనేది తమ డిటిఎఫ్ ఆచరణ సూత్రాలని, తమను పని చేయించే నియమాలు అందుకే విద్యా,విద్యార్థులు,ఉపాధ్యాయులు,సమాజంలో భాగమే అని డిటిఎఫ్ నారాయణ పేట జిల్లా అధ్యక్షురాలు హైమావతి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మొత్తం సమాజ మార్పులోనే విద్యా, విద్యార్థి ప్రయోజనాలు ఇమిడి ఉంటాయని,అందుకే జనవరి 2,3 తేదీల్లో నారాయణపేట జిల్లాలో సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థా యి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికైందన్నారు.రాష్ట్రస్థాయి పోటీలు కామారెడ్డిలో జనవరి 7,8,9 తేదీల్లో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ జరుగుతుందని,ఇప్పటి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఉపాధ్యాయులు విద్యార్థులు జిల్లాలో మెజారిటీ యంత్రాంగమంతా దానిని పరిశీలించిందన్నారు.ఆమెను,విద్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రణయ్ డిఈఓ గోవిందరాజులు ఏఎంఓ విద్యాసాగర్ లు అభినందించారు.

## 6 వ రాష్ట్రస్థాయి కుంపు,కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ



**మందమర్రి,జనవరి05(సూర్యరేఖ) :** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో నిర్వహించిన 6వ తెలంగాణ కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన బిచ్చర పిడుగులు పలు బహుమతులు గెలుచుకున్నారని మాస్టర్ జెట్టి కృష్ణ,అసిస్టెంట్ మాస్టర్ హరికృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా జెట్టి కృష్ణ మాట్లాడుతూ..ఈ పోటీలో 15 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు.పిల్లలకు చదువుతోపాటు వారి శరీర దృఢత్వం కోసం కుంఫూ,వ్యాయామంలాంటివి ఎంతో అవసరమని,తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇలాంటివి అలవాటు చేస్తే ఎంతో చురుగ్గా ఉంటారని ఆయన అన్నారు.

## గోవాలో పోగొట్టుకున్న ఫోన్ రికవరీ..

**- బాధితుడికి అప్పగింత**




**ఖమ్మం,జనవరి05(సూర్యరేఖ):** సాంకేతికతను ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను భీమారం పోలీసులు రికవరీ చేసి బాధితుడికి అందజేశారు.ఎస్సై కె.శ్వేత తెలిపిన వివరాల ప్రకారం..భీమారం గ్రామానికి చెందిన సాయితేజ గత డిసెంబర్లో గోవాలో ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు.మొబైల్ పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సీఎం కప్ గ్రామస్థాయి ఎంపికల నమోదు

**జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంతరెడ్డి**



**మంచిర్యాల,జనవరి05 (సూర్యరేఖ) :** సీఎం కప్ తెలంగాణ-2025 (2వ ఎడిషన్) కొరకు గ్రామస్థాయి ఎంపికల నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని విభాగాల క్రీడాకారులు గ్రామస్థాయి ఎంపికల కోసం తప్పనిసరిగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆసక్తి గల క్రీడాకారులు తక్షణమే తమ వివరాలు నమోదు చేసుకోవాలని,ఇతర వివరాల కొరకు 9963539234 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.



# లైన్ క్లియర్.. సాయిపల్లవి హిందీ డెబ్యూ సినిమా రిలీజ్‌పై

మూవీ లవర్స్‌కు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ సాయిపల్లవి. ఈ కోలీవుడ్ అమ్మడు తెలుగు, తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఇక హిందీలో కూడా సాయిపల్లవి తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తోన్న మేరే రహో సినిమాలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు మేకర్స్. తాజాగా కొత్త రిలీజ్ డేట్ ఫైనల్ చేశారన్న వార్త బయటకు వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మేరే రహో చిత్రాన్ని జులై రెండో వారంలో విడుదల చేయబోతున్నారట. రిలీజ్ డేట్‌పై మేకర్స్ రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి సాయిపల్లవి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హిందీ డెబ్యూ మూవీ ఈ ఏడాది సెకండాఫ్‌లో థియేటర్లలో సందడి చేయనుందన్న వార్తను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. 2025లో తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సాయిపల్లవి. ఈ భామ ఖాతాలో మరో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రామాయణ ఉంది. ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న మేరే రహో మూవీని సునీల్ పాండే డైరెక్ట్ చేస్తున్నాడు.



# మృణాళ్ ఠాకూర్‌ను హైదరాబాద్ పిలుస్తోందట.. ఇంతకీ ఎందుకో తెలుసా మరి?

టాలీవుడ్ హీరో అడివిశేష్ మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో డెకాయిట్ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. షనీల్ డియో కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. మేకర్స్ ఫైనల్‌గా ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి క్రేజీ అప్‌డేట్ షేర్ చేసింది మృణాళ్ ఠాకూర్. డెకాయిట్ ఫైనల్ షెడ్యూల్ పూర్తి చేసేందుకు తాను హైదరాబాద్‌కు వెళ్తున్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ పోర్షన్‌తో మృణాళ్ ఠాకూర్‌కు సంబంధించిన పార్ట్ పూర్తి కానుంది. హైదరాబాద్ పిలుస్తోంది.. అంటూ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రకాశ్ రాజ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెకాయిట్ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌పై సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.



# 'వారణాసి' రిలీజ్ డేట్ ఫిక్స్ .. అంతర్జాతీయ వేదికపై అరుదైన రికార్డు దిశగా..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించబోయే ఈ చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 2027 సమ్మర్‌లో విడుదల చేస్తామని రాజమౌళి అధికారికంగా వెల్లడించగా, తాజాగా ఈ మూవీకి సంబంధించి రిలీజ్ డేట్ దాదాపుగా ఖరారైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం 2027 ఏప్రిల్ 9న 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తే సినిమాకు మరింత ఆధ్యాత్మిక బలం చేకూరుతుందని టీమ్ భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు అంటున్నాయి. 'రామాయణం'లోని ఒక కీలక ఘట్టాన్ని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు రాజమౌళి ఇప్పటికే వెల్లడించారు. ఇందులో మహేష్ బాబు శ్రీరాముడిగా కనిపించనున్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన 'రుద్ర' అవతారంలో దర్శనమివ్వగా, ఆ లుక్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. కేవలం టైటిల్ గ్లింప్స్‌తోనే అంతర్జాతీయ స్థాయిలో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రమోషన్లు రిలీజ్‌కు రెండేళ్ల ముందే ఇంటర్నేషనల్ లెవల్‌లో మొదలయ్యాయి. తాజాగా ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను పారిస్‌లోని ప్రతిష్టాత్మక 'లే గ్రాండ్ రెక్స్' థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. జనవరి 5న రాత్రి 9 గంటలకు బిగ్ స్క్రీన్‌పై ప్రత్యేక ఫార్మాట్‌లో గ్లింప్స్ ప్రదర్శన జరగనుంది. ఈ ఘనత సాధించిన తొలి ఇండియన్ సినిమాగా 'వారణాసి' చరిత్రలో నిలవనుంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, సృష్టి ఆవిర్భావం నుంచి వారణాసి నగర ప్రాధాన్యత, యజ్ఞ యాగాలు, గుహలు, మణికర్ణిక ఘాట్, చినమస్తా దేవి ఉగ్రరూపం వంటి అంశాలు కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రామాయణంలోని ఒక ప్రధాన ఘట్టాన్ని కథలో మిళితం చేస్తూ, మహేష్ బాబు రుద్రుడిగా, రాముడిగా ద్వంద్వ అవతారాల్లో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,